

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 255 సోమవారం 14 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

# ఫలితాలు కనిపించాలి!

'బ్రిక్స్ పగ్గాలు చైనాకు.. ఇకపై ఫలితాలు చూపించాల్సిందే'

బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ

ఢిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన

బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని






### రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి

- వారి గళాన్ని వినిపిస్తున్నాం.. అందుకే బ్రిక్స్‌పై నమ్మకం
- బ్రిక్స్ కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాలకు విశ్వాసం పెరిగిందన్న మోదీ

గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ సంక్షోభాల విషయంలో ముందు వరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనుక వరుసలో ఉండిపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇకపై గ్లోబల్ సౌత్ నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. నియమాలు రూపొందించేవిగా ఎదగాలని ఆకాక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు



- భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన వస్తే
- శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా ప్రధాని మోదీ చేశారు
- 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో ముందుంటుందనే విశ్వాసాన్ని మోదీ ప్రజలకు కలిగించారన్న షా
- మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని స్పష్టం
- డీకాలనైజేషన్ అంటే సత్యాన్ని ప్రామాణికంగా చూపడమేనని వ్యాఖ్య



## ఏపీకి 'అల్పపీడనం' ముప్పు

- అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి
- అత్యధికంగా 79.1, అత్యల్పంగా 32.5 మి.మీ వర్షపాతం నమోదవుతుంది
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది

## పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు వినాయక చవితి శుభాకాంక్షలు



వినాయక చవితి సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు. కావున రేపు (మంగళవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

## దక్షిణాఫ్రికాతో ఆర్థిక బంధంపై ఫోకస్

- కీలక దేశాధినేతలతో మోదీ వరుస భేటీలు
- కజకిస్థాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు
- ఫిలిప్పీన్స్, ఉగాండా, దక్షిణాఫ్రికా, బురుండి నేతలతో కూడా భేటీలు
- వాణిజ్యం, వ్యూహాత్మక భాగస్వామ్యం, గ్లోబల్ సౌత్‌పై ప్రధానంగా చర్చలు





## పిడుగుపాటుతో నలుగురు మృతి..

- సీఎం చంద్రబాబు తీవ్ర విచారం
- పల్నాడు జిల్లాలో పిడుగుపాటుకు నలుగురు మృతి
- మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- ఉరుముల శబ్దానికి ఇద్దరు, పిడుగుపాటుకు మరో ఇద్దరు మృతి

## కేంద్ర పథకాల నిధులపై ప్రభుత్వం కసరత్తు

- రూ.25,304 కోట్లు మంజూరు
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సజావుగా అమలయ్యేందుకు ఒక్కో రూపాయిని ఎలా సేకరించవచ్చో ప్రభుత్వం కసరత్తు
- కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చే నిధులకు, రాష్ట్ర వాటాను జతచేసి పలు కార్యక్రమాలను అమలు
- కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు రాబట్టడంతో పాటు అవి సకాలంలో ఖర్చయ్యేలా సీఎం చంద్రబాబు ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లకు మార్గదర్శనం



**అమరావతి**

ఏపీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సజావుగా అమలయ్యేందుకు ఒక్కో రూపాయిని ఎలా సేకరించవచ్చో సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చే నిధులకు, రాష్ట్ర వాటాను జతచేసి పలు కార్యక్రమాలు అమలుచేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు, శిశువులు, గర్భిణులకు ప్రయోజనం కల్పించే సంక్షేమ పథకాలతో పాటు పల్లెల్లో ప్రగతి పనులకు కేంద్ర పథకాల ద్వారా గరిష్ఠంగా నిధులు రాబడుతోంది. 2026-2027 ఆర్థిక సంవత్సరంలో ఏపీలో 86 కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.25,304 కోట్లు మంజూరు చేయించు కోగలిగింది. ఈ మొత్తం 2024-2025లో - మిగతా3లో



## రాష్ట్రంలో లోక్ అదాలత్‌కు భారీ స్పందన

- ఒక్కరోజే 2.22 లక్షల కేసులు పరిష్కారం
- జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్
- శనివారం ఒక్క రోజే 2,22,770 పైగా కేసులు పరిష్కారమయ్యాయి
- రూ.212.49 కోట్లకు పైగా పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీ

**అమరావతి**

జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే 2,22,770 పైగా కేసులు పరిష్కారమయ్యాయి. రూ.212.49 కోట్లకు పైగా పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీచేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి - మిగతా3లో

## చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోంది

- జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై 4 ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్
- మోదీ-జిన్‌పింగ్ భేటీ తర్వాత కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు
- గల్వాన్, అరుణాచల్ ప్రదేశ్‌పై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన కాంగ్రెస్
- చైనాతో రికార్డు స్థాయిలో పెరిగిన వాణిజ్య లోటుపై తీవ్ర ఆందోళన



# ఏపీకి 'అల్పపీడనం' ముప్పు

ఎల్‌నినో ప్రభావంతో ముఖం చాటేసిన వరుణుడు కరుణిస్తుండటంతో ప్రజలు, రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. శనివారం సాయంత్రం రాష్ట్రంలో అనేత ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో రహదారులు జలమయమయ్యాయి. మరోవైపు అల్పపీడన ప్రభావంతో ఇవాళ ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.



దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని, 24 గంటల్లో ఇది విదర్భ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో నేడు(ఆదివారం) ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయని చెప్పింది. దక్షిణ కోస్తాలో ఓ మోస్తరు వానలు, రాయలసీమలో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కోనసీమ జిల్లా మలికిపురంలో అత్యధికంగా 79.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గుంటూరులోని శారదా కాలనీలో 50.18 మిల్లీమీటర్లు, ఎన్టీఆర్ జిల్లా గుణదలలో 49, కృష్ణా జిల్లా నందమూరులో 38.5, పోలవరం జిల్లా కూనవరంలో 32.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది.

తిరుమలలో భారీ వర్షం: శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్న వేళ తిరుమలలో భారీ వర్షం కురిసింది. తిరుమల వ్యాప్తంగా రోడ్లపై నీరు ప్రవహించింది. ఇటీవల వరుణయాగం పూర్తిచేసుకున్న అనంతరం శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. గంటపాటు వర్షం కురవడంతో రోడ్లన్నీ నీటి ప్రవాహంతో కనిపించాయి. భక్తులు ఆలయ సమీపంలోని వాహన మండపం, రాంభగీచ ఎదురుగా ఉన్న షెడ్లలో తలదాచుకున్నారు. కొన్ని రోజులుగా ఎండవేడిమితో ఇబ్బంది పడుతున్న భక్తులు వర్షంతో ఉపశమనం పొందారు.

**కోనసీమలో జోరువాన**

అల్పపీడనం ప్రభావంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వర్షం దంచికొట్టింది. శనివారం జిల్లావ్యాప్తంగా సగటున 37.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అంబాజీపేట ఆర్టీసీ బస్టాండ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆయుర్వేద వైద్యశాలల ముందు భారీగా వర్షపు నీరు నిలిచింది. అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం సమీపంలో అమలాపురం- రావుల పాలెం ప్రధాన రహదారిపై చెట్టు కుప్పకూలింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు.

పొల్లూరు జలపాతం ప్రమాదకర స్థాయిలో: అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నాయి. కొయ్యూరు, ముంచింగిపుట్టు, జీకే వీధి, పెదబయలు మండలాల్లో ఎడతెరిపిలేని వానలతో జనజీవనం స్తంభించింది. శనివారం కొయ్యూరులో 36.4 మిల్లీమీటర్లు, ముంచింగిపుట్టులో 28.6, జీకే వీధిలో 26.6, పెదబయలులో 19.4, చింతపల్లి 18.8, అరకులోయలో 12.2, పాడేరులో 7.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పొల్లూరు జలపాతం ప్రమా దకర స్థాయిలో ప్రవహిస్తోంది. జలపాతం వద్ద పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

**నీటిమునిగిన నిడదవోలు బస్టాండ్**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు బస్టాండ్ జలమయమైంది. చిన్నపాటి వర్షం కురిసినా బస్టాండ్‌లో నీరు నిలబడిపోతుంది. మురుగునీరుతో పాటు కలిసిపోయి ప్రాంగణంలో ప్రవహించడంతో ప్లాట్‌ఫామ్‌ల్లోకి చేరుకునేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఇదే సమస్య వేధిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో ఓసారి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కందుల దుర్గేష్ బస్టాండ్ నీట మునిగినప్పుడు పరిశీలించారు. సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా ఇప్పటికీ ఎలాంటి ఫలితం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బస్టాండ్‌లో వాన నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పోలీస్, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విపత్తుల సంస్థ, ఆర్?టీజీఎస్ అందించే సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటేందుకు ప్రయత్నించవద్దన్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో రాకపోకలను నిలిపివేయాలని హోంమంత్రి దిశానిర్దేశం చేశారు.సూచించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విపత్తుల సంస్థ, ఆర్?టీజీఎస్ అందించే సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటేందుకు ప్రయత్నించవద్దన్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో రాకపోకలను

# నాగబాబుకు జోడు పదవుల రచ్చ..

**గుంటూరు :** జనసేన పార్టీ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ (కేబినెట్ హోదా) కొణిదెల నాగబాబు చిక్కుల్లో పడ్డారా?. ఆయనకు జోడు పదవుల వివాదం తలనొప్పిగా మారబోతుందా?. సోషల్ మీడియా వేదికగా అదే చర్చ జరుగుతోంది.. జోడు పదవుల అంశం తెరపైకి వచ్చింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం జోడు పదవులు ఉండకూడదంటూ సోషల్ మీడియా వేదికగా కొత్త చర్చ మొదలైంది. గతంలో జయా బచ్చన్‌పై జోడు పదవులతో అనర్హత వేటు పడిందని.. ఎమ్మెల్సీగా ఉన్న నాగబాబుపై అనర్హత వేటు పడుతుందని కొందరు ట్వీట్‌లు చేశారు.ఏపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ నాగబాబును ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించి కేబినెట్ హోదా కల్పించింది. ఆయన జీతభత్యాలు, అలవెన్సులకు సంబంధించి జీవోలో పేర్కొన్నారు. అయితే ఏదైనా ఉభయ సభల్లో సభ్యులుగా ఉన్నవారు ఇతర లాభదాయక పదవుల్లో ఉండకూడదని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందని ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఏ)ని గుర్తు చేశారు.. ఒక వ్యక్తి అటు కేంద్ర ప్రభుత్వంలో కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వంలో కానీ లాభదాయకమైన పదవిలో ఉంటే.. వారి రాష్ట్ర శాసనసభ లేదా శాసనమండలి సభ్యుడిగా పదవిలో కొనసాగడానికి అనర్హుడవుతారని రాజ్యాంగంలో స్పష్టం ఉందని పేర్కొన్నారు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తూ ఎమ్మెల్సీ నాగబాబుకు కేబినెట్ హోదా, నెలకు 3.80 లక్షల రూపాయల జీతభత్యాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది నూటికి నూరు శాతం ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ (లాభదాయక పదవి) కిందకు వస్తుంది కాబట్టి ఎమ్మెల్సీ నాగబాబు మీద అనర్హత వేటు పడుతుందని చెప్పుకొచ్చారు. నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఉండగానే మళ్లీ ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవి కేబినెట్ ర్యాంకుతో ఇవ్వడం, వేతనం పొందడం రాజ్యంగ విరుద్ధమనేది కొందరి వాదన.. ఇదే అంశాన్ని ట్వీట్‌లో ప్రస్తావించారు.గతంలో జయాబచ్చన్‌పై ఇలాగే అనర్హత వేటు పడిందంటున్నారు. జయా బచ్చన్ గతంలో సమాజ్‌వాదీ పార్టీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్న సమయంలో.. మళ్లీ ఉత్తరప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ పదవి ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ (లాభదాయక పదవి) పరిధిలోకి వస్తుందని ఎన్నికల సంఘం పేర్కొంది. జయా బచ్చన్ రాజ్యసభ ఎంపీ పదవిపై మార్చి 2006లో అనర్హత వేటు పడింది. జయా బచ్చన్ మాత్రమే కాదు మరికొన్ని ఉదాహరణలు ఉన్నాయని చెబుతున్నారు.భారత



రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఏ) ప్రకారం.. ఒక ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి ప్రభుత్వం నుంచి వేతనం, ప్రతిఫలం వచ్చే మరో లాభదాయక పదవి (ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్)లో ఉండకూడదు. ఒకవేళ లాభదాయక పదవిని చేపడితే ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ పదవిపై అనర్హత వేటు పడే అవకాశం ఉంటుంది. ఈ రూల్‌నే ప్రధానంగా నాగబాబు విషయంలో ప్రస్తావిస్తున్నారు. అదే సమయంలో నాగబాబుపై అనర్హత వేటు పడకుండా ఏపీ ప్రభుత్వానికి మరో వెసులుబాటు కూడా ఉందనే వాదన వినిపిస్తోంది. ఇక్కడ మినహాయింపు చట్టాన్ని ప్రధానంగా గుర్తు చేస్తున్నారు. ఈ చట్టం ప్రకారం.. రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేకంగా చట్టం చేసి కొన్ని పదవులకు ఈ అనర్హత నుంచి మినహాయింపు ఇచ్చే అధికారం కూడా ఉందని కొందరు గుర్తు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛన్ల చెల్లింపు అనర్హతల తొలగింపు చట్టం, 1953 ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కార్పొరేషన్లు, సొసైటీలు, కమిటీల ఛైర్మన్ పదవులను ఈ మినహాయింపు జాబితాలో చేరుస్తుంది. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నాగబాబు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవిని.. అనర్హతల తొలగింపు చట్టం ప్రకారం.. మినహాయింపు పొందిన పదవిగా గుర్తించాల్సి ఉంటుంది. అప్పుడు న్యాయపరంగా ఎలాంటి చిక్కులు ఉండవనే మరో వాదన తెరపైకి వచ్చింది. రెండు పదవుల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు ఒక పదవికి మాత్రమే ఆర్థిక వేతనం తీసుకోవడం, రెండో పదవికి అలవెన్సులను కేవలం అధికారిక ఖర్చులకు మాత్రమే పరిమితం చేయొచ్చు. అప్పుడు లాభదాయక పదవి వివాదం రాకుండా చూడొచ్చు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాగబాబు పదవిని అనర్హతల తొలగింపు చట్టం పరిధిలోకి తీసుకొచ్చినా.. నిబంధనల ప్రకారం ఆర్థిక ప్రయోజనాల విషయంలో మార్పులు చేస్తే చట్టబద్ధమైన పదవిగా మారుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తావిస్తున్న అంశాలపై ఏపీ ప్రభుత్వం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. నిబంధనల ప్రకారం ఆర్థిక ప్రయోజనాల విషయంలో మార్పులు చేస్తే చట్టబద్ధమైన పదవిగా మారుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తావిస్తున్న అంశాలపై ఏపీ ప్రభుత్వం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# రేసులోకి వచ్చిన ఆనం

**నెల్లూరు :** నెల్లూరు జిల్లాకు చెందిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రస్తుతం యాక్టివ్ పాలిటిక్స్‌లోనే ఉన్నారు. ఆయన రాజకీయ రిటైర్మెంట్ ప్రకటించలేదు. అయితే.. ఆయన రిటైర్ అవుతున్నారని.. ఆయన వారసుడు ఎవరు ? అంటూ.. రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ, కూటమి ప్రభుత్వంలో దేవాదాయ శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఆనం విషయం తరచుగా తెరమీదికి వస్తోంది. దెబ్బకు డిలీట్ ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొంటున్నారని చెబుతున్నారు. కానీ, ఆనం ఎక్కడా అసలు ఈ విషయం చెప్పలేదని అంటున్నారు. రిటైర్మెంట్ గురించిన వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని అంటున్నారు. మంత్రిగా ఆయన ప్రస్తుతం ఆత్మకూరు పట్టణ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి పనుల్లో (రోడ్ల విస్తరణ, క్రీడా ప్రాంగణాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి) పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నారు. దీంతో ఇప్పుడు ఆనం యూటర్న్ తీసుకున్నారన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మరో మూడేళ్ల తర్వాత.. పోటీకి రెడీ కాలేరన్న వాదన సహజం. అయితే.. ఆత్మకూరుతో తనకు ఉన్న బంధం నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోనూ పోటీకి రెడీ అవుతానంటూ.. తన అనుచరులకు చెపుతున్నారట. కాబట్టి ప్రస్తుతానికి ఆత్మకూరు బరిలో వేరే వారు వస్తారనే ప్రశ్నే లేదు; ఆయనే అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే పోటీ చేయను న్నారు.. అని అంటున్నారు.టీడీపీ ఆలోచన మరో విధంగా ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఆనం.. టీడీపీ తరఫున ఆత్మకూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే.. వచ్చే ఎన్నికల నాటికి యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ నిర్ణ యించింది. ప్రధానంగా.. నారా లోకేష్ నాయకత్వాన్ని పెంచే దిశగా సమాలోచనలు చేస్తున్న దరిమిలా.. వృద్ధ నేతలను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆనంను నామినేటెడ్‌పదవికి షిఫ్టు చేసి.. ఆత్మకూరును వేరే వారికి ఇచ్చే ఆలోచనలో ఉన్నారన్నది స్థానికంగా జరుగుతున్న చర్చ. కానీ, ఆనం మా త్రం.. ఈ విషయాలు వెలుగు చూస్తున్న క్రమంలో మరింత యాక్టివ్ అవుతుండడం గమనార్హం.

## కేంద్ర పథకాల నిధులపై ఏపీ ప్రభుత్వం కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

14,109 కోట్లు, 2025-2026లో రూ.15,126 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు రాబట్టడంతో పాటు అవి సకాలంలో ఖర్చయ్యేలా సీఎం చంద్రబాబు ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లకు మార్గదర్శనం చేస్తున్నారు. ఈ ఏడాది నాలుగో విడత నిధులు కేంద్రం నుంచి మంజూరు కావాల్సి ఉంది. ఆ మొత్తం కూడా సమకూరితే గత రెండు సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మొత్తానికి సమానంగా ఈ ఒక్క ఏడాదిలోనే సాధించినట్లు అవుతుంది. 2024-2025, 2025-2026 ఆర్థిక సంవత్సరాల్లో ఉమ్మడి పథకాలకు కేంద్ర, రాష్ట్ర వాటాలు కలిపి రూ.38,115 కోట్లు వెచ్చించారు. తద్వారా రెండు కోట్ల మందికి లబ్ధి చేకూరింది.

ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో ఏపీకి కేంద్ర పథకాల కింద తొలి విడతలో వచ్చిన రూ.8694 కోట్లు ఇప్పటికే వెచ్చించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.10,552 కోట్లు రాష్ట్ర ఖజానాకు జమ కాగా, వాటికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కలిపి మొత్తం రూ.18,516 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. మొత్తం 23 ప్రభుత్వ శాఖల్లో ఆరింటికి కేంద్రం ఈ సంవత్సరం రూ.1000 కోట్లకు మించి మంజూరు చేసింది. ఒక్క పంచాయతీరాజ్ శాఖకే రూ.11,184 కోట్లు మంజూరుకాగా, ఇప్పటికే రూ.4461 కోట్లు రాష్ట్ర ఖజానాకు జమయ్యాయి. గృహనిర్మాణ శాఖకు రూ.2500 కోట్లు, ప్రాథమికోన్నత విద్యకు రూ.2351 కోట్లు, వైద్యారోగ్యశాఖకు రూ.2232 కోట్లు, స్త్రీ, శిశు సంక్షేమానికి రూ.1398 కోట్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖకు రూ.1210 కోట్ల చొప్పున మంజూరయ్యాయి.

గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చేలా కేంద్రం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ కింద వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో కేవలం రూ.2255 కోట్లు మాత్రమే వెచ్చించింది. ఈ పథకం గడువు ముగిసేలోగా ఏపీలోని 95.44 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలన్న లక్ష్యం నెరవేరలేదు. ఎన్డీయే సర్కార్ ఏర్పడ్డాక కేంద్రంతో చర్చించి, పథకం గడువు పొడిగింపజేయడంతో పాటు నిధుల సాధనపై దృష్టి పెట్టింది. ఈ సంవత్సరం కేంద్రం రూ.2631 కోట్లు కేటాయించింది.

పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించే పోషణ్ 2.0 పథకంలో ఏపీకి రూ.971 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో 20 లక్షల మందికిపైగా లబ్ధి కలగనుంది.

## రాష్ట్రంలో లోక్ అదాలత్‌కు భారీ స్పందన

-మొదటిపేజీ తరువాయి

జస్టిస్ లిసా గిల్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ రవినాథ్



తిల్హారి, హైకోర్టు న్యాయసేవల కమిటీ ఛైర్మన్ జస్టిస్ బట్టు దేవానంద్ మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాల్లో శనివారం 441 లోక్ అదాలత్ బెంచ్‌లు నిర్వహించారు. శనివారం సాయంత్రానికి రాజీకి అవకాశమున్న 2,22,770 కేసులను ఇరువర్గాల మధ్య సామరస్యపూర్వకంగా పరిష్కరించారు.

హైకోర్టు ప్రాంగణంలో ఏపీ హైకోర్టు న్యాయసేవల కమిటీ ఆధ్వర్యంలో మొత్తం నాలుగు లోక్ అదాలత్ బెంచ్‌లను నిర్వహించారు. జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ ఆలపాటి గిరిధర్, జస్టిస్ చింతలపూడి పురుషోత్తంకుమార్‌లు ఆయా బెంచ్‌లకు అధ్యక్షత వహించారు. 76 కేసులను పరిష్కరించారు. రూ.1.26 కోట్ల పరిహారం అందజేసేందుకు అవార్డులు జారీచేశారు. అలాగే విశాఖపట్నంలోని రుణ వసూళ్ల ట్రైబ్యునల్(డీఆర్టీ) బెంచ్‌లో 13 కేసులను పరిష్కరించి రూ.46.11 కోట్ల పరిహార చెల్లింపునకు అవార్డులు జారీచేశారు.

**సామరస్యపూర్వకంగా పరిష్కరించడం**

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని గురజాల కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 43 ఏళ్లనాటి 71.51 ఎకరాల భూసేకరణకు సంబంధించిన అప్పీళ్లను సామరస్యపూర్వకంగా పరిష్కరించడం విశేషం. సుదీర్ఘ కాలం కొనసాగిన భూసేకరణ వివాదానికి పరస్పర అంగీకారంతో తెరపడింది. దీంతో భూములిచ్చిన రైతులకు ఉపశమనం లభించింది. మాచర్ల మండలం, కొత్తపల్లి గ్రామంలో 400/220 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు కోసం 1983లో 71.51 ఎకరాలు సేకరించారు.

ఈ వ్యవహారమై గురజాలలోని పదో అదనపు జిల్లా కోర్టులో 24 అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఈ అప్పీళ్లను ఇరుపక్షాల మధ్య సామరస్యపూర్వకంగా పరిష్కరించారు. ఈ కేసులను పరిష్కరించుకోవడానికి ముందుకొచ్చిన రైతులు, పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్న న్యాయాధికారులను గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి(పీడీజే) బి.సాయి కల్యాణ చక్రవర్తి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభినందించారు.

**గుంటూరు జిల్లా న్యాయశాఖ మరో రికార్డు**

రాష్ట్రస్థాయిలో సివిల్ కేసుల పరిష్కారంలో ఉమ్మడి గుంటూరు జిల్లా న్యాయశాఖ మరోసారి రికార్డు సృష్టించింది. జాతీయ లోక్ అదాలత్‌లో వరుసగా ఆరోసారి మొదటిస్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ చక్రవర్తి కృషితో ఇది సాధ్యమైంది. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 1,041 సివిల్ కేసుల పరిష్కారంతో ఉమ్మడి గుంటూరు జిల్లా తొలిస్థానంలో, 489 కేసుల పరిష్కారంతో తూర్పుగోదావరి జిల్లా రెండో స్థానంలో, 446 కేసుల పరిష్కారంతో కృష్ణాజిల్లా మూడోస్థానంలో నిలిచాయి.

## పిడుగుపాటుతో నలుగురు మృతి..

పల్నాడు జిల్లాలో పిడుగుపాటుకు గురై నలుగురు వ్యక్తులు మరణించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పండుగపూట నాలుగు కుటుంబాల్లో తీరని విషాదం నెలకొనడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారిని ఆదుకుంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

**అసలేం జరిగింది?**

పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ఈ ప్రకృతి బీభత్సంలో పిడుగులు పడి వేర్వేరు గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో ఆయా గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**మృతుల వివరాలు..**

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన తలపనేని నాగమ్మ (63) ఇంటి సమీపంలోని కొబ్బరిచెట్టుపై పిడుగు పడింది. ఆ తీవ్రమైన శబ్దానికి భయపడి గుండెపోటుకు గురైన ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. అదేవిధంగా, కాకాని శివారు లక్ష్మీపురం గ్రామానికి చెందిన మేకల వెంకాయమ్మ (60) కూడా తన ఇంటి వద్ద పిడుగు పడిన భారీ శబ్దానికి గుండె ఆగి మరణించారు. మరో రెండు ఘటనల్లో, పాలపాడు గ్రామానికి చెందిన రైతు దేరంగుల వెంకటయ్య, యాకలవారిపాలెంకు చెందిన మరో రైతు మజ్జిగ చిన్న కోటేశ్వరరావు పిడుగుపాటుకు నేరుగా గురై ప్రాణాలు విడిచారు. పొలాల్లో పనుల్లో ఉన్న సమయంలో ఈ దుర్ఘటనలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ పిడుగుల కారణంగా రెండు వేర్వేరు గ్రామాల్లో మూడు ఆటోలు, పలు కొబ్బరి, మామిడి చెట్లు కూడా దెబ్బతిన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఘటనల్లో, పాలపాడు గ్రామానికి చెందిన రైతు దేరంగుల వెంకటయ్య, యాకలవారిపాలెంకు చెందిన మరో రైతు మజ్జిగ చిన్న కోటేశ్వరరావు పిడుగుపాటుకు నేరుగా గురై ప్రాణాలు విడిచారు. పొలాల్లో పనుల్లో ఉన్న సమయంలో ఈ దుర్ఘటనలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ పిడుగుల కారణంగా రెండు వేర్వేరు గ్రామాల్లో మూడు ఆటోలు, పలు కొబ్బరి, మామిడి చెట్లు కూడా దెబ్బతిన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన తులసిరెడ్డి

-రామిరెడ్డిపల్లెలో సుదర్శన్‌రెడ్డి--వెంకటలావణ్య వివాహం





వేంపల్లె సెప్టెంబరు 13 (కదిలించే వార్త):

వేంపల్లె మండలం రామిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బోరెడ్డి రాజేశ్వరి, జగన్నాథరెడ్డి దంపతుల కుమారుడు సుదర్శన్‌రెడ్డి, అదే గ్రామానికి చెందిన గజ్జల గంగాభవాని, ఆంజనేయులరెడ్డి దంపతుల కుమార్తె వెంకటలావణ్య వివాహం ఆదివారం వేంపల్లి మధురెడ్డి కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరైన రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డి, వైకాపా నాయకుడు, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, కొత్తూరు రెడ్డయ్య, టీడీపీ నాయకులు పార్థసారథిరెడ్డి, షబ్బీర్, రమణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాల్లో భార్యాభర్తల బంధం అత్యంత పవిత్రమైనదని అన్నారు. వివాహం ఈ బంధానికి చట్టబద్ధతతో పాటు సామాజిక భద్రతను కల్పిస్తుందని పేర్కొన్నారు. నూతన దంపతులు అన్యోన్యంగా జీవిస్తూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## నందిపల్లె నందీశ్వరాలయంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు

-తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకాలు.. ఉదయం 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం



వేంపల్లె సెప్టెంబరు 13 (కదిలించే వార్త):

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వేంపల్లె మండల పరిధిలోని నందిపల్లె గ్రామంలో వెలసిన శ్రీ నందీశ్వరాలయంలో వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన శ్రీ విజయ గణపతి స్వామివారికి భాద్రపద శుద్ధ చవితి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.వినాయక చవితి పర్వదినాన బ్రహ్మముహూర్తంలో ఉదయం 4:30 గంటలకు శ్రీ విజయ గణపతి స్వామివారికి విశేష అభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చనలు వేదమంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించనున్నారు. అనంతరం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉదయం 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనానికి అవకాశం కల్పించనున్నారు.వినాయక చవితి పర్వదినాన నందిపల్లె నందీశ్వరాలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ విజయ గణపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు కోరారు. గణనాథుని కృపాకటాక్షాలతో భక్తుల కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు.

## నందిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు

-ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగింపు.. గ్రావెల్ రోడ్డు ఏర్పాటు





వేంపల్లె సెప్టెంబరు 13 (కదిలించే వార్త):

నందిపల్లి చెరువు వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వేంపల్లి సీఐ నరసింహులు తెలిపారు. పంచాయతీ అధికారుల సహకారంతో చెరువుకు వెళ్లే అప్రోచ్ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు, పొదలను తొలగించినట్లు చెప్పారు.నిమజ్జనానికి వచ్చే వాహనాలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రోచ్ రోడ్డుపై గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.గణేష్ విగ్రహాల నిమజ్జనానికి వచ్చే భక్తులు పోలీసు, పంచాయతీ అధికారులకు సహకరించాలని సీఐ నరసింహులు కోరారు. సూచించిన మార్గాల్లోనే రాకపోకలు సాగిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా చూడాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## పోతిరెడ్డి పెద్ద చంద్రాయుని పరామర్శించిన తులసి రెడ్డి





వేంపల్లె సెప్టెంబరు 13 (కదిలించే వార్త):

వేంపల్లె మండలం ఇడుపులపాయ గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు పోతిరెడ్డి పెద్ద చంద్రాయుడు ఇటీవల బెంగళూరులో శస్త్రచికిత్స చేయించుకుని స్వగ్రామానికి తిరిగి వచ్చారు. విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆదివారం ఇడుపులపాయకు వెళ్లి చంద్రాయుని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తులసి రెడ్డితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు చంద్రాయుని పరామర్శించారు.

## కమల్ అమృత్ వాణి-256



ఆత్మవిశ్వాససంపన్నో నరః సర్వం సమశ్నుతే ।
సంశయో బలహీనత్వం విశ్వాసః శక్తిరుత్తమా ॥

తాత్పర్యం. మనలోని శక్తిని మనం నమ్మినప్పుడే అసాధ్యంగా కనిపించిన పనులు కూడా సాధ్యమవుతాయి.ఆత్మవిశ్వాసం అహంకారం కాదు;తన సామర్థ్యాన్ని తెలుసుకుని ముందుకు సాగడం."నేను చేయగలను" అనే ఒక్క నమ్మకం నిరాశను ఓడించే గొప్ప ఆయుధం.సందేహం ప్రయత్నాల్ని ఆపుతుంది. ఆత్మవిశ్వాసం అడుగులకు దిశనిస్తుంది.తనను తాను నమ్మినవాడు అవకాశాలను సృష్టించుకుంటాడు.

-కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

-వేంపల్లెలో 200 మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

వేంపల్లె సెప్టెంబరు 13 (కదిలించే వార్త):

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజించాలని వాసవి గ్లోబల్ స్పిచువల్ కౌన్సిల్ రాయలసీమ జోనల్ కో-ఆర్డినేటర్ దొంతు సుమన్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం వేంపల్లెలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆవరణలో 200 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చేపూరి శారద, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్, వేంపల్లె సీఐ నరసింహులు, పులివెందుల జనసేన సమన్వయకర్త డాక్టర్ హరీష్, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పెడబల్లి సుష్మ తదితరులతో కలిసి సుమన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దొంతు సుమన్ మాట్లాడుతూ 'మట్టి వినాయక ప్రతిమలనే వినియోగిద్దాం.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నివారిద్దాం' అనే నినాదంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ), రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల జల వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోవడంతో పాటు జల వనరుల కాలుష్యాన్ని తగ్గించేందుకు దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని



అందించేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణహిత పద్ధతులను పాటించాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ వేంపల్లె మండల నాయకులు ఈశ్వర్ రెడ్డి, చరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పీఎండీఎస్ పొలంలో పంట కోత ప్రయోగం

-ఎల్‌నినో పరిస్థితుల్లోనూ ప్రకృతి వ్యవసాయంతో 65.850 కిలోల దిగుబడి

వేంపల్లె సెప్టెంబరు 13 (కదిలించే వార్త):

మండలంలోని నందిపల్లి గ్రామంలో రైతు గంగిరెడ్డి సాగు చేస్తున్న పీఎండీఎస్ పొలంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక పోయిన పరిస్థితుల్లోనూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటను సాగు చేసి మంచి ఫలితాలను సాధించినట్లు తెలిపారు.పీఎండీఎస్‌లో భాగంగా 30 రకాల విత్తనాలను విత్తన గుళికలుగా తయారు చేసి సాగు చేశారు. 45 రోజుల అనంతరం 5ఐ5 మీటర్ల విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా 65.850 కిలోల బయోమాస్ దిగుబడి వచ్చినట్లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. ఈ దిగుబడి ఆధారంగా ఎకరాకు సుమారు 9 నుంచి 10 టన్నుల బయోమాస్ లభించే అవకాశం ఉందన్నారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు తక్కువ ఖర్చుతో పంట సాగు చేయవచ్చని, మంచి దిగుబడితో పాటు పశువులకు అవసరమైన మేత కూడా లభిస్తుందని రైతు గంగిరెడ్డి తెలిపారు.మండల



పరిధిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో విత్తన గుళికలు తయారు చేసి 450 మంది రైతులతో పీఎండీఎస్ చేయిస్తున్నట్లు తెలిపారు. చీనీ, నిమ్మ, అరటి, వరి, కూరగాయల పంటల్లో పీఎండీఎస్ అనంతరం ప్రధాన పంటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటారని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పంట కోత ప్రయోగంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గంగిరెడ్డి, ఈశ్వరమ్మ, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న న్యాయవాదులు సుమలత, బాలసుందరి





కదిలించే వార్త ధర్మవరం: సెప్టెంబర్ 13:

ధర్మవరం పట్టణంలోని కోర్టులో న్యాయవాదులుగా విధులు నిర్వహిస్తున్న సుమలత, బాలసుందరిలకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివరాజు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న వారి జాబితాను సేకరించి, అందులో విశిష్ట సేవలు అందిస్తున్న 50 మందికి పైగా స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ధర్మవరం పట్టణానికి చెందిన న్యాయవాదులు సుమలత, బాలసుందరిలు న్యాయవాద వృత్తిలో రాణించడంతో పాటు, మరోవైపు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో తమ వంతు సేవలను అందిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందినట్లు తెలిపారు. వారి సేవలను గుర్తించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివరాజు, సుమలత, బాలసు oదరిలను ప్రత్యేక ఆహ్వానితులుగా బెంగళూరుకు ఆహ్వానించారు. అనంతరం బెంగళూరులోని యలహంక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో వారిని ఘనంగా సత్కరించి అవార్డు, ప్రశంసా పత్రాలను అందజేశారు. సభలో వారు అందిస్తున్న సేవలను నిర్వాహకులు, ప్రతినిధులకు వివరించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు వివిధ రంగాల్లో తమదైన శైలిలో ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సుమలత, బాలసుందరి మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి అవార్డు, ప్రశంసా పత్రం అందజేసిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తమ బాధ్యతలను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల రెన్యువల్‌కు గెజిట్ విడుదల

-ఎక్సైజ్ సీఐ చంద్రమణి

కదిలించే వార్త ధర్మవరం: సెప్టెంబర్ 13 :

ప్రభుత్వ ఆదేశాల మేరకు ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల పరిధిలోని 18 ఓపెన్ కేటగిరీ, రిజర్వ్ కేటగిరీ మద్యం షాపుల రెన్యువల్ నిమిత్తం గెజిట్ విడుదల చేసినట్లు ఎక్సైజ్ సీఐ చంద్రమణి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ చంద్రమణి మాట్లాడుతూ సెప్టెంబర్ 12వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఆన్‌లైన్ హైబ్రిడ్ విధానంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ ఫీజు మొత్తంలో 38 శాతం రెన్యువల్ ఆర్ఈటీ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అదనంగా 2026--27 సంవత్సరానికి సంబంధించిన మొత్తం లైసెన్స్ ఫీజును ఏకమొత్తంగా లేదా ఆర్ఈటీ ఓపీ 1/4 మొత్తంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా పర్మిట్ రూమ్ లైసెన్స్ ఫీజులో మూడో వంతు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. తదుపరి ప్రాసెసింగ్ ఫీజుగా కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారికి రూ.5,000 డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అర్హత పొందిన లైసెన్స్‌దారులకు 06-10-2026 నుంచి 30-09-2027 వరకు మద్యం విక్రయాలకు అవకాశం ఉంటుందని ఎక్సైజ్ సీఐ చంద్రమణి తెలిపారు.



## కేంద్రమంత్రి జేపీ నడ్డా కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్





కదిలించే వార్త:- రణస్థలం

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా గన్నవరం విమానాశ్రం లో స్వాగతం పలికిన ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వర రావు(ఎన్ ఈ ఆర్) జేపీ నడ్డా గారితో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రవ్యాప్తంగా 22 వైద్య ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. రూ.249 కోట్లతో నిర్మించిన వైద్య మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. స్వాగతం పలికిన వారిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీ ఎన్. మాధవ్ గారు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ గారు తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వంద శాతం విజయం తధ్యం

**-ఎచ్చర్ల శాసన సభ్యులు ఎన్ ఈ ఆర్**

**కదిలించే వార్త :- రణస్థలం సెప్టెంబర్ - 13**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరమూ కలిసి కట్టుగా పనిచేసి కూటమి ప్రభుత్వం వందశాతం విజయం సాధనకు కలసి పని చేద్దామని ఎచ్చర్ల శాసన సభ్యులు గౌరవ శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కూటమి పార్టీ ల సమన్వయ కమిటీ తొలి సమావేశం లో ఎచ్చర్ల ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కూటమి పార్టీల ముఖ్య నాయకులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎచ్చెర్ల శాసనసభ్యులు, ఉత్తరాంధ్ర బిజెపి ఎన్నికల ఇంచార్జ్ నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీల మధ్య సమన్వయం సాధించడానికి ఉద్దేశించి తొలి సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్ డి ఎ ప్రభుత్వం అందించిన సంక్షేమం





అభివృద్ధి ని ప్రజలల్లోకి తీసుకొని వెళ్లేలా, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ ల నుండి గెలుపు వంద శాతం సాధించేందుకు పోటీ చేసే అభ్యర్థులు, వారికి కేటాయించే సీట్లు వంటి అంశాల పట్ల సమన్వయం సాధించడం కోసం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వీవీ ఎన్ మాధవ్ గారు ఆలోచన మేరకు ఈ తొలి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశం లో నెలిమర్ల శాసనసభ్యురాలు శ్రీమతి లోకం మాధవి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు మహ్మద్ నజీర్, జిల్లా టీడీపీ అధ్యక్షులు మొదలవలస రమేష్,పీఎంజే బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం,జనసేన నాయకులు అటవీ శాఖ డైరెక్టర్ గేదెల చైతన్య, అమూదాలవలస ఏ ఎం సి చైర్మన్ పేడాడ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**-ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**

**-జనసేన స్థానిక సంస్థల ఎన్నికల సహాయక బృందం సభ్యుడు దాసరి రవిశంకర్**

**వేంపల్లె సెప్టెంబరు 13 (కదిలించే వార్త):**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సహాయక బృందం సభ్యుడు దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో వేంపల్లె పట్టణ ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ.. మట్టి వినాయక విగ్రహాలను పూజి ంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంప్రదాయాలను కాపాడుకోవచ్చన్నారు. పూర్వీకులు ప్రకృతి పరిరక్షణకు అనుగుణంగా మట్టి విగ్రహాలను పూజించే సంప్రదాయాన్ని పాటించారని తెలిపారు.పుట్టమట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించిన అనంతరం నీటిలో నిమజ్జనం చేయడం వల్ల మట్టి సహజంగా నీటిలో కలిసిపోతుందని పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, నదులు



కలుషితమై జలచ రాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వినాయక చవితిని పర్యావరణహితంగా జరుపుకోవాలని కోరారు. 'మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం' అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓబులరెడ్డి, లక్ష్మీదేవి, నారాయణ, కృష్ణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌నగర్‌లో గణేష్ మండపాల పరిశీలన







**-విద్యుత్ భద్రతపై సూచనలు.. డీజేలకు అనుమతి లేదు: సీఐ నరసింహులు**

**వేంపల్లె సెప్టెంబరు 13 (కదిలించే వార్త):**

వినాయక చవితి వేడుకల నేపథ్యంలో వేంపల్లి పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో గణేష్ మండపాలను సీఐ నరసింహులు ఆదివారం పరిశీలించారు. మండపాల ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.గణేష్ మండపాల ఏర్పాటులో విద్యుత్ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యుత్ వైర్లు, కనెక్షన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.డీజేలకు అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్‌లు వినియోగించకుండా నిబంధనలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా భక్తులు, నిర్వాహకులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సీఐ నరసింహులు సూచించారు. వినాయక చవితి వేడుకలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# తిరుపతి శిల్పారామంలో ఘనంగా గురుపూజోత్సవం

**-ఆధ్యాత్మికతకు, భారతీయ సంస్కృతికి ప్రతీక గురుపూజోత్సవం**

**-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళీమోహన్ ఉపాధ్యాయులను సత్కరించిరు**

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 13 సెప్టెంబర్**

తిరుపతిలోని శిల్పారామంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అతిథులుగా పాల్గొన్నారు.అంతకుముందు తిరుపతి నగరంలోని శిల్పారామానికి చేరుకున్న ప్రజాప్రతినిధులకు ఉపాధ్యాయులు సాదర స్వాగతం పలికారు. ముందుగా మాజీ రాష్ట్రపతి, గురువులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, ఘన నివాళు లర్పించారు.అనంతరం జరిగిన గురుపూజోత్సవ సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడారు. భారతీయ సంప్రదాయంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత అత్యున్నత స్థానం ఉంది. నేటి యువత గురువులను గౌరవిస్తూ, వారు చూపిన మార్గంలో నడవాలి. విద్యతో పాటు సంస్కారాన్ని నేర్పేది గురువే" అని చిత్తూరు ఎంపీ అన్నారు.గురువుల ఆశీర్వాదంతోనే మనం ఉన్నత శిఖరాలను అధిరోహించగలం" అని ఆయన పేర్కొన్నారు.

**-పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.**

"గురుబ్రహ్మ, గురుర్విష్ణుః అన్న నానుడికి అనుగుణంగా గురువును దైవంగా భావించడం మన సంస్కృతి. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయం. గురుపూజోత్సవం ద్వారా భావితరాలకు గురువు విలువ తెలియజేయాలి" అని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. తర్వాత ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళీమోహన్ జ్ఞాపికలతో సత్కరించి, గౌరవించారు.ఈ



కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ లో భాగస్వాములు అవ్వండి కమిషనర్ జయకృష్ణ.

**-ప్రకాశం పార్క్ వాకర్స్‌కు బెస్ట్ క్లబ్ అవార్డు.**

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 13 సెప్టెంబర్**

తిరుపతిలో వాకర్స్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లో స్థాపనలో ప్రజలందరూ భాగస్వాములై ఆనందకరమైన జీవితం గడపాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. తిరుపతి ప్రకాశం పార్క్‌వాకర్స్ అసోసియేషన్‌కు వచ్చిన బెస్ట్ క్లబ్ అవార్డును ఆదివారం కమిషనర్ ఎం.జయకృష్ణ తన చేతుల మీదుగా అందజేశారు. పార్కులో ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వాకర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కమిషనర్ అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను ఇతర ప్రాంతాల్లోనూ విస్తరించాలని ఆకాంక్షించారు. చిన్నచిన్న సమస్యలను సమిష్టి కృషితో పరిష్కరించుకోవాల ని సూచించారు. వాకింగ్, యోగా వంటి కార్యక్రమాలు ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన ఆంధ్రప్రదేశ్‌కు పార్కులు, రిక్రియేషన్ ప్రదేశాలు అవసరమని తెలిపారు. పిల్లలను కూడా ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తే చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడుతుందని చెప్పారు. తాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, వాకర్స్ మరిన్ని సేవలు చేసి మరిన్ని అవార్డులు సాధించాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.రమణ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్, వెంకట రెడ్డి, జగన్నాదం, లక్ష్మీపతి, వర్కర్స్ సీనియర్లు పాల్గొన్నారు





# నాయకంపల్లిలో కరెంట్ కష్టాలు

**-పోయి వస్తున్న విద్యుత్‌తో రైతుల బోర్ మోటార్లు బలి!**

**-అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

**గండేపల్లి సెప్టెంబర్ 13 (కదిలించే వార్త)**

గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా తరచూ నిలిచిపోవడం, కాసేపటికే పునరుద్ధరించడం వంటి పరిణామాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యుత్ సరఫరాలో పదేపదే అంతరాయం ఏర్పడటంతో రైతులు మరింత నష్టపోతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బూత్ కమిటీల వింగ్ సెక్రటరీ మలిరెడ్డి పాపారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారి కరెంట్ పోవడం, కొద్దిసేపటికే రావడం.. తిరిగి మళ్లీ నిలిచిపోవడం వంటి పరిస్థితులు గ్రామంలో నిత్యకృత్యంగా మారాయని ఆయన తెలిపారు.దీంతో గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు, వ్యవసాయంపై ఆధారపడుతున్న రైతులు కూడా నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న తరచూ అంతరాయాలు, హెచ్చుతగ్గుల కారణంగా రైతుల బోర్ మోటార్లు కాలిపోతున్నాయని పాపారావు తెలిపారు.ఒకవైపు పంటలకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతుండగా, మరోవైపు మోటార్లు దెబ్బతినడంతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆయన కోరారు. లోపాలను గుర్తించి మరమ్మతులు చేపట్టి, విద్యుత్ సరఫరా సక్రమంగా, స్థిరంగా ఉండేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల బోర్ మోటార్లు కాలిపోతున్న పరిస్థితి కొనసాగితే వారు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, సమస్యను ఇకపై నిర్లక్ష్యం చేయకుండా అధికారులు అత్యవసరంగా చర్యలు తీసుకోవాలని మలిరెడ్డి పాపారావు కోరారు.నాయకంపల్లి ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను మీడియా ప్రతినిధులు తక్షణమే వెలుగులోకి తీసుకువచ్చి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# బొమ్మన పౌండేషన్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**-బొమ్మన విజయ్**

**కడప సెప్టెంబర్ 13 కదిలించే వార్త**



పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించబడంది. ఆదివారం సందర్భంగా బొమ్మన విజయ్ మాట్లాడుతూ'మట్టి వినాయకుణ్ణి పూజిద్దాం... పర్యావరణాన్ని రక్షిద్దాం...' అనే పిలుపుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినాము. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు వంగల శశిభూషణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కడప నగరం వై-జంక్షన్ లో ఫౌండేషన్ ఛైర్మన్ బొమ్మన సుబ్బరాయుడు నేతృత్వంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పొంది, పర్యావరణ హితంగా పండుగను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మన సుబ్బరాయుడు యూత్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు

**-మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, వైఎస్ఆర్సిపి సిఇసి సభ్యులు సురేష్ బాబు**

**కడప సెప్టెంబర్ 13 కదిలించే వార్త**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సౌత్ జోన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ ఐస్‌క్రీమ్ రవి ఆధ్వర్యంలో కడప నగరంలోని నాగరాజుపేటలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు కె. సురేష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శ్రీలేఖ, మహమ్మద్ షఫీ, తుంగ విజయలక్ష్మి, సుబ్బరాయుడు, ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరల పెరుగుదలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**-రైతు బజార్లలో ధరలు అద్దెలపై సమగ్ర విచారణ జరపాలి**

**- కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య**

**కడప, సెప్టెంబర్ 13: కదిలించే వార్త**



నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కడప అసెంబ్లీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బండి జకరయ్య డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు కడప రైతు బజార్‌ను సందర్శించి కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలను పరిశీలించారు. ఈ సందర్భంగా జకరయ్య మాట్లాడుతూ.. రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, ఉల్లిపాయల ధరలు గణనీయంగా పెరిగాయని, ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీ ఉల్లిపాయలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో లేవని అన్నారు. రైతు బజార్‌లో ధరలు, అద్దెలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రైతు బజార్‌లో చిన్న గదికి నెలకు రూ.30 వేల వరకు అద్దె వసూలు చేస్తున్నారని, దీనిపై కూడా అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. జిల్లా ఫుడ్ అడ్వైజరీ కమిటీని వెంటనే సమావేశపరిచి నిత్యావసర ధరలను సమీక్షించి, సబ్సిడీ వస్తువులు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పేకేసి నగర చైర్మన్ షామీర్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు కమాల్ బాషా, సుధాకర్, జాబిర్ అలీ, హమీద్, శ్యామలమ్మ, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పారా మెడికల్ విద్యార్థులపై పోలీసుల తీరు సరికాదు: ఆర్ ఎస్ యు

**-కడప సెప్టెంబర్ 13 కదిలించే వార్త**





తిరుపతి నగరంలో న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపట్టిన పారా మెడికల్ విద్యార్థులపై పోలీసులు వ్యవహరించిన తీరును రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. కడపలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపడితే, వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసుల ద్వారా ఆందోళనను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనన్నారు. మహిళా విద్యార్థి పట్ల పోలీసుల దురుసు ప్రవర్తనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పారా మెడికల్ విద్యార్థుల స్టైపెండ్ బకాయిలతో పాటు విద్యా సంబంధిత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. విద్యార్థులపై చర్యలకు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యులు గురు మోహన్, జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు జస్వంత్ కుమార్, జిల్లా నాయకులు ప్రవీణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లో బంగారు పతకం సాధించిన దండు పూజకు శాప్ చైర్మన్ రవి నాయుడు అభినందనలు

**తిరుపతి కదిలించే వార్త 13 సెప్టెంబర్**



తిరుపతిలో శాప్ కార్యాలయంలో ఇటీవల బెంగళూరులో నిర్వహించిన 80వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్--2026లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి దండు పూజ ఉమెన్స్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడం పట్ల శాప్ చైర్మన్ రవి నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దండు పూజను అభినందించిన శాప్ చైర్మన్ రవి నాయుడు, దక్షిణ భారత స్థాయి ప్రతిష్టాత్మక బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్రానికి బంగారు పతకం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు ప్రభుత్వం, శాప్ కృషి చేస్తున్నాయని తెలిపారు. క్రీడాకారులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవడంతో పాటు నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. దండు పూజ రానున్న జాతీయ, అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో మరిన్ని విజయాలు సాధించి ఆంధ్రప్రదేశ్‌కు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్రంలోని యువ క్రీడాకారులు దండు పూజ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలియజేశారు

## తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా రైల్వే స్టేషన్ దక్షిణ మార్గ ప్రవేశం ప్రయాణికులకు అందుబాటులోకి

**తిరుపతి కదిలించే వార్త 13 సెప్టెంబర్**



తిరుపతి రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, గత కొంతకాలంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే స్టేషన్ దక్షిణ మార్గ ప్రవేశాన్ని ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన 6వ నంబర్ ప్లాట్‌ఫారం ఇప్పటికే ప్రయాణికుల వినియోగంలో ఉంది. దీనితో పాటు లిఫ్టులు, నూతన ఎస్కలేటర్లు, ఎయిర్ కాంకోర్స్, 1వ నంబర్ ప్లాట్‌ఫారం నుంచి 6వ నంబర్ ప్లాట్‌ఫారం వరకు నిర్మించిన నూతన కాంకోర్స్‌లు కూడా అందుబాటులోకి వచ్చాయి. దక్షిణ వైపు నూతన భవనంలో రైల్వే టికెట్ కేంద్రం కుడా అందుబాటులో ఉంటుంది అని సీనియర్ డివిజనల్ మేనేజర్ కుప్పాలా సత్యనారాయణ తెలుపేరు. డీఆర్ మహాల్ రోడ్డులో ఉన్న దక్షిణ ప్రవేశ మార్గాన్ని ప్రస్తుతం రైల్వే ప్రయాణికులు వినియోగించుకుంటున్నారు. దీంతో ఉత్తర ప్రవేశ మార్గంతో పాటు దక్షిణ ప్రవేశ మార్గం కూడా అందుబాటులోకి రావడంతో ప్రయాణికులకు మరింత సౌకర్యం చేస్తాము

## మట్టి వినాయకుడే మన విఘ్నేశ్వర స్వామి మన నాయకుడు

-మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను పూజిస్తాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



**తిరుపతి కదిలించే వార్త 13 సెప్టెంబర్**

తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ రామచంద్ర పుష్కరిని ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే మట్టితో తయారు చేసిన విగ్రహాల కార్యక్రమానికి హాజరై చిన్నారులు చేతులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను పరిశీలించి అభినందించి ప్రోత్సాహక సర్టిఫికేట్ తో పాటు మొక్కను బహుమతిగా అందించిన వినాయక మహోత్సవ కమిటీ ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 25 సం " లుగా వినాయక చవితి పర్వదినాన్ని అన్నీ ప్రభుత్వ శాఖల సమన్వయంతో కమిటీ సభ్యుల ప్రోత్సాహంతో మండప నిర్వాహకుల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నామని అందులో పర్యావరణ పరిరక్షణలో భాగంగా "పార్వతీపుత్ర పర్యావరణ మిత్ర" కార్యక్రమాన్ని చిన్నారుల చేత మట్టి విగ్రహాలు తయారుచేసి అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు మట్టి విగ్రహాల తయారీలో పాల్గొన్న చిన్నారులు తమ నైపుణ్యంతో తల్లిదండ్రులకు ప్రోత్సాహంతో ఉత్సాహంగా వివిధ రూపాలలో వినాయక ప్రతిమలను తయారు చేయడం పండుగ నాడు తమ ఇంటిలో పెట్టి పూజించుకోవడం మంచి సాంప్రదాయం అన్నారు వినాయక చవితి పండుగ ద్వారా మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాల వారికి అందించాలన్న లక్ష్యంతో చిన్నారుల చేత మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చిన్నారులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు రసాయనాలతో తయారుచేసి భారీ విగ్రహాల కారణంగా ప్రకృతికి అత్యంత ప్రమాదకరమని నీరు కలుషితమై జీవరాసులు అంతరించిపోతున్నాయని మానవాళికి ప్రమాదకారిగా మారుతున్న రసాయనాలతో తయారు చేసి భారీ వినాయక విగ్రహాలను వినియోగించుకోవడం మానుకోవాలని వినాయక మహోత్సవ కమిటీ విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు గుండాల గోపీనాథ్, నవీన్ కుమార్ రెడ్డి, హేమ కిరణ్, కరాటే శ్రీనివాస్, డిపి ఆనంద్, కళ్యాణ్, నాగార్జున రెడ్డి, చెన్నం నవీన్, ఊక విజయ్ కుమార్, మల్ల కుప్పం శేఖర్, అనూష రామకృష్ణ, మురళి, తిమ్మిశెట్టి చంద్రశేఖర్, రెడ్డి బాబు, దీపక్ యాదవ్, నాగోతు హరికృష్ణ, వెంకటేశ్వర్లు తదితర ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## 15వ వార్డు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు పళ్లెం కృష్ణ

**కదిలించే వార్త ధర్మవరం సెప్టెంబర్ 13:**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని 15వ వార్డు ప్రజలకు టీడీపీ నాయకులు పళ్లెం కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలంతా వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పళ్లెం కృష్ణ కోరారు.

## ఈనెల 14వ తేదీన... జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS)కార్యక్రమం ఉండదు..

-జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని విజ్ఞప్తి

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS

**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

– ఈనెల 14వ తేదీన సోమవారం వినాయక చవితి పండుగ పురస్క రించుకుని ప్రభుత్వ సెలవు ఉన్నందున అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక IPS కార్యక్రమం జరగదని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహక రించాలన్నారు. అర్జీలు ఇచ్చేందుకు జిల్లా పోలీసు కార్యాలయంకు ఎవరూ రాకూడదని తెలిపారు.



## నిబంధనలకు విరుద్ధంగా డీజేల వాడకంపై అనంతపురం పోలీసుల చర్యలు... ఐదు డీజే సిస్టమ్‌లు స్వాధీనం

-నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డీఎస్పీ ఎం. చంద్రశేఖర్ వెల్లడి

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS గారి ఆదేశాల మేరకు శబ్ద కాలుష్య నియంత్రణలో భాగంగా అనంతపురం నగర పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. నిబంధనలను ధిక్కరించి అధిక శబ్దాలతో డీజే (ఙజీ) పరికరాలను ఉపయోగించిన వారిపై నగర పరిధిలోని వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఐదు డీజే సౌండ్ సిస్టమ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు అనంతపురం అర్బన్ డీఎస్పీ ఎం. చంద్రశేఖర్ తెలిపారు.

-**ఐదు డీజేలు సీజ్**: వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘించి, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తూ డీజేలు వినియోగించిన ఐదు వేర్వేరు ప్రదేశాల నుంచి డీజే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

-**ప్రజల ప్రశాంతతే ప్రాధాన్యం** : ఆసుపత్రులలోని రోగులు, వయోవృద్ధులు, గుండెజబ్బు బాధితులు, చిన్న పిల్లలు మరియు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అధిక శబ్దాల వల్ల తీవ్ర భంగం కలుగుతోందని స్పష్టం చేశారు.

-**డీజేలపై పూర్తి నిషేధం**: నగరంలో ఏ రకమైన వేడుకలైనా, ఊరేగింపులైనా డీజేలు వాడటం పూర్తిగా నిషేధమని, రాత్రి 10 గంటల తర్వాత మైకుల వాడకంపై కూడా ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు.

-**చట్టపరమైన చర్యలు తప్పవు**: ఇకపై కూడా ఎవరైనా నిబంధనలు ధిక్కరిస్తే సౌండ్ పరికరాలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులు, సౌండ్ సిస్టమ్ ఓనర్లను సమాన బాధ్యులను చేస్తూ కఠిన కేసులు నమోదు చేస్తామని... డిజేలతో పాటు ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

-**నగర ప్రజలకు విజ్ఞప్తి** : నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, నగర ప్రజలందరూ పోలీసు శాఖ చర్యలకు సహకరించాలని డీఎస్పీ ఎం. చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా డీజేల వాడకంపై అనంతపురం పోలీసుల చర్యలు... ఐదు డీజే సిస్టమ్‌లు స్వాధీనం

-నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డీఎస్పీ ఎం. చంద్రశేఖర్ వెల్లడి

**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు శబ్ద కాలుష్య నియంత్రణలో భాగంగా అనంతపురం నగర పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. నిబంధనలను ధిక్కరించి అధిక శబ్దాలతో డీజే (ఙజీ) పరికరాలను ఉపయోగించిన వారిపై నగర పరిధిలోని వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఐదు డీజే సౌండ్ సిస్టమ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు అనంతపురం అర్బన్ డీఎస్పీ ఎం. చంద్రశేఖర్ తెలిపారు.

-**ఐదు డీజేలు సీజ్** : వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘించి, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తూ డీజేలు వినియోగించిన ఐదు వేర్వేరు ప్రదేశాల నుంచి డీజే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

-**ప్రజల ప్రశాంతతే ప్రాధాన్యం** : ఆసుపత్రులలోని రోగులు, వయోవృద్ధులు, గుండెజబ్బు బాధితులు, చిన్న పిల్లలు మరియు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అధిక శబ్దాల వల్ల తీవ్ర భంగం కలుగుతోందని స్పష్టం చేశారు.

-**డీజేలపై పూర్తి నిషేధం**: నగరంలో ఏ రకమైన వేడుకలైనా, ఊరేగింపులైనా డీజేలు వాడటం పూర్తిగా నిషేధమని, రాత్రి 10 గంటల తర్వాత మైకుల వాడకంపై కూడా ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. చట్టపరమైన చర్యలు తప్పవు : ఇకపై కూడా ఎవరైనా నిబంధనలు ధిక్కరిస్తే సౌండ్ పరికరాలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులు, సౌండ్ సిస్టమ్ ఓనర్లను సమాన బాధ్యులను చేస్తూ కఠిన కేసులు నమోదు చేస్తామని... డిజేలతో పాటు ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. నగర ప్రజలకు విజ్ఞప్తి : నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, నగర ప్రజలందరూ పోలీసు శాఖ చర్యలకు సహకరించాలని డీఎస్పీ ఎం. చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుమల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

-రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ ఏఈఓ వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు లతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుమల కదిలించే వార్త 13 సెప్టెంబర్**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు -2026 లో భాగంగా గౌ రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుమల శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ఈ నెల 15 న తిరుమలకు విచేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ, శ్రీవారి దర్శనం, వివిధ ప్రారంభత్సవాల ఏర్పాట్లపై తిరుమలలోని పద్మావతి అతిథి గృహం నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ టీటీడీ ఏఈఓ వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రత, రూట్ కాన్వాయ్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రోటోకాల్, శ్రీవారి దర్శనం, వాహన సేవ, బస, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు .సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 15 వ తేదీ రాత్రి 7:30 గంటల నుంచి 9:15 గంటల వరకు తిరుమల శ్రీవారికి వస్త్ర సమర్పణ చేసి స్వామివారిని దర్శించుకోనున్నారన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం, ప్రసాద స్వీకరణ కార్యక్రమాల్లో పాల్గొని, స్వామివారి వాహన సేవలో పాల్గొని హారతి స్వీకరించనున్నారు. అనంతరం రాత్రి 9:25 గంటలకు పద్మావతి అతిథి గృహానికి చేరుకుని బస చేయనున్నారనీ తెలిపారు. 16 వ తేదీ ఉదయం 8:30 గంటల నుంచి 9:00 గంటల మధ్య తిరుమలలో నిర్ణయించిన మూడు ప్రదేశాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 11:30 గంటల నుంచి 12:00 గంటల మధ్య తిరుమల నుంచి విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భక్తులకు,



ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్ శాఖ, టీటీడీ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో భద్రత, ట్రాఫిక్, ప్రోటోకాల్ తదితర అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, టిటిడి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత మట్టి వినాయకుడిని పూజించాలి

-పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పర్యావరణం దెబ్బతింటే మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు ఈ దినం వారి బెంగళూరు హైవే లో ఉన్న వారి గృహంలో ఎంపీ గారికి మట్టి వినాయకుని అందజేశాము అని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను పంచుతున్నామని గత సంవత్సరం గో మయు (ఆవు పేడతో) చేసిన వినాయకులను పంచిపెట్టామని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను చేయకూడదు దానివల్ల జల కాలుష్యం ఏర్పడుతుందని ఆయన అన్నారు. సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి ట్రస్ట్ సహకరిస్తున్న దాతలకు



వినాయకుడు విగ్రహాలను అందించమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు



# యువతకు ఉద్యోగావకాశాలు.. 16న జాబ్ మేళా

-అర్హత ఉన్న ప్రతి యువతీ, యువకుడు సద్వినియోగం చేసుకోవాలి..ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సెప్టెంబర్ 16న అనంతపురం నగరంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. APSSDC, అనంతపురం జిల్లా ఉపాధి మరియు నైపుణ్య అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఉదయం 9.30 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ ప్రైవేట్ రంగ సంస్థలు ఈ జాబ్ మేళాలో పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాల కోసం ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే జాబ్ మేళా ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. SSC, ITI, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, B.Tech, UG, PG తదితర విద్యార్హతలు కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. అనంతపురం నియోజకవర్గ పరిధిలోని అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో జాబ్ మేళాకు హాజరై తమకు అందుబాటులో ఉన్న



ఉద్యోగ అవకాశాలను పరిశీలించి, మంచి ఉపాధి అవకాశాలను పొందాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయానికి జాబ్ మేళా వేదికకు చేరుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.




# స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సమాయత్తం...





**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

హిందూపురము పార్లమెంట్ సమన్వయకర్త శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ సమన్వయ సమావేశం నిర్వహించారు... ఃర్మవరం జనసేన పార్టీ కార్యాలయంలో కోఆర్డినేషన్ ఒ సపోర్ట్ టీమ్ సభ్యులతో కీలక సమావేశం... ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల మున్సిపాలిటీలపై సమగ్ర సమీక్ష... రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన క్షేత్రస్థాయి సమాచార సేకరణ... ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులను పూర్తి స్థాయిలో సమాయత్తం చేయాలని సూచన...కోఆర్డినేషన్ టీమ్, సపోర్ట్ టీమ్ సభ్యులకు కార్యాచరణ దిశానిర్దేశం... ఈ సమావేశంలో కోఆర్డినేషన్ టీమ్ సభ్యులు శ్రీ ఆకుల ఉమేష్, శ్రీ పత్తి చంద్రశేఖర్, సపోర్ట్ టీమ్ సభ్యులు శ్రీ అడ్డగిరి శ్యామ్ కుమార్, శ్రీ ఇటికోటి క్రాంతి కుమార్, శ్రీ లక్ష్మణ కుటాల, శ్రీ యశ్వంత్, శ్రీ గణేష్ తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్





-ప్రతి ఇంటికి మట్టి విగ్రహాన్ని అందజేసిన ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్

-వినాయక చవితి పర్యావరణాన్ని కాపాడే విధంగా ఉండాలన్న ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్

**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ తన స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రతి ఇంటికి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. వెంకటాపురం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ఈ మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి అంటే ఎంతో సందడిగా చేసుకునే పండుగ అని... అయితే ఇటీవల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడటం వల్ల నీటి కాలుష్యం బాగా పెరిగిందన్నారు. దీనిని నివారించేందుకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలన్న లక్ష్యంతోనే ఈ విగ్రహాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. పండుగ అన్నది పర్యావరణాన్ని కాపాడే విధంగా ఉండాలన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం మట్టి వినాయక విగ్రహాలను గరికతో పూజించాలని... దీనిని ఎవరు మర్చిపోవద్దని సూచించారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు వారు ప్రత్యేకంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# APWJF ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు, మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి











-నగర ప్రజలకు జర్నలిస్టులకు విగ్రహాలు మొక్కలు అందజేసిన ఎమ్మెల్యే
-APWJF ను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
-పర్యావరణాన్ని కాపాడుకోకపోతే ఎల్. నినో వంటివి ఎదుర్కోవాల్సి వస్తుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్న ఎమ్మెల్యే
- సమాజం కోసం తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమం చేపట్టామన్న రేపటి రామాంజనేయులు

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

పర్యావరణాన్ని మనం కాపాడుకోకపోతే ఎలి-నినో వంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ వద్ద ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆయన మట్టి వినాయక విగ్రహాలను, మొక్కలను పంపిణీ చేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపటి రామాంజనేయులుతో పాటు ఇతర నాయకులతో కలిసి ఆయన ప్రజలకు, జర్నలిస్టులకు మట్టి విగ్రహాలు మొక్కలు అందజేశారు. మీరు తీసుకున్న ప్రతి మొక్క ఒక వృక్షమై పర్యావరణాన్ని కాపాడాలని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. జర్నలిస్టులు అంటే అవేర్నెస్ కి కేరాఫ్ అని అలాంటి వ్యక్తులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇలా మట్టి విగ్రహాలు మొక్కలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అలా చేయకపోతే భవిష్యత్తులో వచ్చే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయన్నారు. ఇప్పటికే ఎల్ నీ నో ప్రభావంతో వర్షాలు కురవడం లేదని తాగునీటి సమస్య కూడా ఏర్పడిందన్నారు. ఇలాంటి పరిస్థితులు భవిష్యత్తులో రాకూడదంటే కచ్చితంగా ప్రతి ఒక్కరు తమవంతుగా బాధ్యత తీసుకొని కాలుష్య రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారన్నారు. విండ్ సోలార్ పవర్ పరిశ్రమలను పెద్ద ఎత్తున తీసుకొచ్చి కార్బన్ రహిత వాతావరణం ఉండేలా చూస్తున్నారని అన్నారు. ఇటీవల రాయదుర్గంలో 10,500 కోట్లతో సుజలాన్ గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ను ప్రారంభించారన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా కలిసి వస్తేనే కాలుష్యరహిత సమాజం సాధ్యమవుతుందని దగ్గుపాటి అన్నారు. పండుగన్నది ప్రతి ఒక్కరికి మంచి చేసేలా ఉండాలని.. అందుకే ప్రతి వినాయక చవితికి మట్టి విగ్రహాలను, మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపటి రామాంజనేయులు తెలిపారు. సమాజం కోసం తమవంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో విగ్రహాలు పంపిణీ జరగడం చాలా సంతోషంగా ఉందని... తాము చేపట్టిన సంకల్పం మరికొంత ముందుకు వెళ్లే విధంగా ఆయన సహకరించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. విగ్రహాలు పంపిణీ అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపటి రామాంజనేయులుతో పాటు టిడిపి నాయకుడు ఇనయతుల్లా ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్, రాష్ట్ర నాయకుడు జయప్రకాష్, బ్రాడ్కాస్టింగ్ విభాగం జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్కే సూర్య, చిన్న పత్రికల సంఘం అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రచార కార్యదర్శి అమర్, టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, పట్టణ అధ్యక్షుడు కేశవ, ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, రవి, అనిల్ కుమార్, వెటర్న్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాబ్జాన్, రామ్మూర్తి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతాం.







-CAPCO ఆంధ్రప్రదేశ్ చైర్మన్ జి. సురేష్ కుమార్
-16వ జాతీయ వినియోగదారుల సదస్సు ఘనంగా ముగింపు
-వివిధ రాష్ట్రాల ప్రతినిధులకు ఘన సత్కారం -- సర్టిఫికెట్ల ప్రదానం

**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 13:**

వినియోగదారుల హక్కుల పరిరక్షణ, ప్రజల్లో వినియోగదారుల చైతన్యం పెంపొందించడంలో గత 35 సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తున్న లికాన్ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ (CAPCO)లిను దేశంలోనే అగ్రగామి వినియోగదారుల సమాఖ్యగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జూూజూ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ జి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ వినియోగదారుల సదస్సు ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సురేష్ కుమార్ అన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో వినియోగదారులకు తమ హక్కులు, బాధ్యతలు, నాణ్యతా ప్రమాణాలు, ఆహార భద్రత, చట్టపరమైన రక్షణ వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వినియోగదారుల సమస్యలను సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయంతో పనిచేస్తామని ఆయన తెలిపారు. జూూజూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వినియోగదారుల అవగాహన కార్యక్రమాలకు సహకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబుకు, శ్రీ సత్యసాయి జిల్లా అధికార యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు అలాగే 16వ జాతీయ వినియోగదారుల సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సాయి ఆరామం కాన్ఫరెన్స్ హాల్ నిర్వాహకులు తోట్ల గంగాధర్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సుకు హాజరైన వివిధ రాష్ట్రాల వినియోగదారుల సంఘాల ప్రతినిధులను, అతిథులను జూూజూ చైర్మన్ జి. సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ప్రతినిధులకు సర్టిఫికెట్లు అందజేశారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ జాతీయ సదస్సులో వినియోగదారుల హక్కుల పరిరక్షణ, ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాలు, వినియోగదారుల చట్టాల అమలు, క్షేత్రస్థాయిలో వినియోగదారుల సంఘాల పాత్ర తదితర అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జూూజూ వ్యవస్థాపకులు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీ బి.ఎస్.ఎన్. మూర్తి, జూూజూ గౌరవ చైర్మన్ నాగేశ్వరరావు, CADCO గౌరవ చైర్మన్ గౌరీ శంకర్, వైస్ చైర్మన్లు కర్లపాటి శ్రీనివాసులు, ఉషాదేవి, లావణ్య దీప్తి, భాస్కరరావు, = శ్రీనివాసులు, తోట చిన్నప్ప, గురుమూర్తి, చిన్న తమ్మి చిన్నప్ప, పల్లం జనార్ధన్, గుర్రం వేణుగోపాల్, కేశవ, బుక్కపట్నం మండల వినియోగదారుల సంఘ సభ్యులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు











-ప్రజలు పర్యావరణ హిత మట్టి విగ్రహాలను పండుగలో వినియోగించండి

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

- వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా ఉత్సవాలు జరుపుకోవాలని పండుగ శుభాకాంక్షలను గౌ.జిల్లా ఇంచార్జి మంత్రి మరియు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, గౌ. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక మరియు శాసన సభ వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, శాసన మండలి సభ్యులు, ఎంఎల్ఏలు, జేసి సి.విష్ణుచరణ్, డిఆర్ఓ మలోల తదితరులు తెలిపారు. - వినాయక చవితి ఎంతో పవిత్రమైన పండుగ అని, అన్ని విఘ్నాలను, సంకటాలను హరించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరి ఇంటా విఘ్నాలు తొలగి వారు ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సౌభాగ్యాలతో సిరి సంపదలతో తుల తూగాలని సుహృద్భావ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణానికి హాని చేసే కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయకులని ఉపయోగించాలని, సామరస్య, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీల సమన్వయ సమావేశం



**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

అనంతపురం జిల్లా కేంద్రంలో కూటమి పార్టీల స్థానిక సంస్థల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీల మధ్య సమన్వయం, ఎన్నికల వ్యూహం, అభ్యర్థుల ఎంపిక, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల పరిశీలకులు, మాజీ మంత్రి ప్రతాపరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, బీజేపీ రాష్ట్ర నాయకులు కాపు రామచంద్రారెడ్డి, సందిరెడ్డి శ్రీనివాసులు, జనసేన పార్టీ నాయకులు జయరాం రెడ్డి, దేవరకొండ జయమ్మ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలని, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ విజయమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులు సూచించారు

## రేపటి పిజిఆర్ఎస్ కార్యక్రమం తాత్కాలిక రద్దు

-అర్జీదారులు వారి అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోగలరు.....
-జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్,13:**

రేపు, సెప్టెంబర్ 14న పుట్టపర్తి లోని రేవెన్యు భవన్ లో జిల్లాస్థాయి, డివిజన్ మరియు మండల స్థాయిలలో నిర్వహించాల్సిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (PGRS) కార్యక్రమాన్ని వినాయక చవితి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని తాత్కాలికంగా రద్దు చేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

-అర్జీదారులు వారి యొక్క అర్జీలను

Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వారు నమోదు చేసుకున్న అర్జీలు మరియు వాటి యొక్క పరిష్కార స్థితి గురించి సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 కి నేరుగా సంప్రదించగలరని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి, రేపటి రోజున మండల, డివిజన్, మరియు జిల్లా స్థాయి సేవా కేంద్రాలకు అర్జీదారులు ఎవరూ రావద్దని సూచించారు. తిరిగి తదుపరి సోమవారం యథావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ద

## శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్,13:**



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలందరూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఆధ్యాత్మిక భావనతో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని పిలుపునిచ్చారు. ఉత్సవ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ, పోలీసు మరియు స్థానిక యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 14వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఉండదు..

-జిల్లా ప్రజలు గమనించాలి
-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

- ఈనెల 14వ తేదీన సోమవారం వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం జరగదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు ఎవరూ రాకూడదని తెలిపారు.

## ఈనెల 16, 17, 18వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ అనంతపురం జిల్లా పర్యటన..

-జిల్లా పర్యటనకు రానున్న శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, సభ్యులు దగ్గుపాటి ప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బోడే ప్రసాద్, సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్, షాజహాన్ బాషా, సుందరపు విజయ్ కుమార్, ఐజాక్ బాషా..
-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, సెప్టెంబర్ 13 :**

- ఈనెల 16, 17, 18వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ అనంతపురం జిల్లాలో పర్యటించనుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, సభ్యులు దగ్గుపాటి ప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బోడే ప్రసాద్, సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్, షాజహాన్ బాషా, సుందరపు విజయ్ కుమార్, ఐజాక్ బాషా జిల్లా పర్యటనకు రానున్నారని తెలిపారు. వారి జిల్లా పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. - ఈనెల 16వ తేదీన బుధవారం ఉదయం 10.30 గంటలకు అమరావతి వెలగపూడిలోని అసెంబ్లీ కమిటీ హాలులో సభ్యుల సమావేశం అవుతారు. అక్కడి నుంచి విజయవాడకు వెళతారు. మధ్యాహ్నం 01:30 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి ఉదయం 03.00 గంటలకు అనంతపురం చేరుకుంటారు. - ఈనెల 17వ తేదీన గురువారం ఉదయం 10:00 గంటలకు అనంతపురంలోని శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మైనారిటీలకు రిజర్వేషన్ల అమలు నిమిత్తం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్తో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 02:00 గంటలకు అనంతపురం మరియు పరిసర ప్రాంతాల్లోని మైనారిటీల సంక్షేమ వసతి గృహాలు మరియు కళాశాలల సందర్శన చేస్తారు. అనంతరం అనంతపురంలోని స్టేట్ గెస్ట్ హౌస్లో రాత్రి బస చేస్తారు. - ఈనెల 18వ తేదీన శుక్రవారం ఉదయం 10.00 గంటలకు అనంతపురంలోని జెడ్.పి.హాల్లో మైనారిటీ సంక్షేమ సంస్థలు మరియు వ్యక్తుల నుండి వినతిపత్రాల స్వీకరణ చేస్తారు. మధ్యాహ్నం 2.00 గంటలకు అనంతపురం జిల్లాలో మైనారిటీల ప్రయోజనం కోసం చేపట్టిన సేవలలో రిజర్వేషన్ల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై చర్చించడానికి అనంతపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ మరియు ఇతర జిల్లా అధికారులతో సమావేశం అవుతారు. సాయంత్రం 5.00 గంటలకు అధికారులచే అనంతపురం మరియు దాని పరిసర ప్రాంతాలలోని ముఖ్యమైన ప్రదేశాల సందర్శన ఏర్పాటు చేయబడింది. రాత్రి 09.00 గంటలకు అనంతపురం నుంచి విజయవాడ బయలుదేరి వెళతారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710

# కొండా సురేఖకు ‘పెద్ద బాధ్యత’ ఏంటది?



**వరంగల్:** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. శనివారం సాయంత్రమే వారు హనుమకొండలోని రాంనగర్ నివాసానికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే కార్యకర్తలకు ఫోన్ చేసి సమావేశానికి హాజరు కావాలని కొండా మురళి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈసమావేశంలో నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యక్రమాలు, స్థానిక సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా రానున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో.. కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకోవడంతోపాటు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

**కీలక బాధ్యత అప్పగిస్తారా?**

సమావేశం అనంతరం కొండా సురేఖ ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. అక్కడ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను కలిసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈపర్యటనకు సంబంధించి అధికారిక సమాచారం ఇంకా వెలువడాల్సి ఉంది. ఢిల్లీలో పార్టీ సంస్థాగత వ్యవహారాలు, తెలంగాణ రాజకీయ పరిస్థితులు, వరంగల్ ప్రాంతంలో పార్టీ బలోపేతం వంటి అంశాలపై చర్చ జరిగే అవకాశముందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే, సురేఖకు కీలక బాధ్యత అప్పగించే అంశంపై పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పార్టీకి సంబంధించిన ఏదైనా ముఖ్యమైన బాధ్యతను అప్పగించనున్నారా? లేక పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ప్రత్యేక పాత్ర కల్పించనున్నారా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. దీనిపై స్పష్టత రావాలంటే ఢిల్లీ పర్యటన పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందేనని నాయకులు అంటున్నారు.

**రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ**

ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కొండా దంపతులతో మాట్లాడారు. ఈనేపథ్యంలో ఈ అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఆ భేటీలో రాష్ట్ర రాజకీయాలు, పార్టీ పరిస్థితులు, కొండా దంపతుల రాజకీయ పాత్రపై చర్చ జరిగినట్లు సమాచారం. అప్పటి నుంచే సురేఖకు పార్టీపరంగా కొత్త బాధ్యత దక్కవచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. మరోవైపు, కొండా దంపతులకు వరంగల్ జిల్లాలో ఉన్న రాజకీయ ప్రభావాన్ని పార్టీ అధిష్ఠానం పరిగణనలోకి తీసుకుంటోందని వారి అనుచరులు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు, కేడర్‌ను సమన్వయం చేసేందుకు సురేఖ సేవలను వినియోగించుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, ఇవన్నీ ప్రస్తుతానికి పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చలేనని, అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే అసలు విషయం స్పష్టమవుతుందని నాయకులు చెబుతున్నారు. దీంతో ఆదివారం రాంనగర్‌లో జరగనున్న కార్యకర్తల సమావేశం, అనంతరం కొండా సురేఖ ఢిల్లీ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. సమావేశంలో కొండా దంపతులు చేసే వ్యాఖ్యలు, ఢిల్లీ పర్యటనపై వెల్లడించే వివరాలు, పార్టీ అధిష్ఠానంతో

# వడివడిగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు పనులు

**డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియ వేగవంతం**

**వారం రోజుల్లో ముగ్గురు నోడల్ అధికారుల నియామకం**

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఆధ్వర్యంలో సమీక్ష**



**న్యూఢిల్లీ:** రక్షణ, వాణిజ్యపరంగా అత్యంత వ్యూహాత్మకమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు పురోగతిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో శనివారం ఢిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ భేటీలో పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రాజెక్టు అమలును పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు రక్షణ శాఖ, పౌరవిమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వం నుంచి ఒక్కో నోడల్ అధికారిని వచ్చే వారంలోగా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే ప్రాజెక్టు డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తీర్మానించారు. ఉత్తర తెలంగాణలో పౌర విమానయాన మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రాంతీయ వైమానిక అనుసంధాన మెరుగుదలకు ఈ ప్రాజెక్టు బాటలు వేస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**రక్షణ శాఖ సంపూర్ణ సహకారం..**

దేశ రక్షణపరంగా వ్యూహాత్మక ప్రాంతమైన ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ అభివృద్ధికి రక్షణ శాఖ సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా కీలక ముందడుగు పడిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న రక్షణ, పౌర విమానయాన శాఖల అధికారులు ఆదిలాబాద్ విమానాశ్రయ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ కోసం 2.75 కిలోమీటర్ల పొడవైన రన్‌వే నిర్మాణం అవసరమని తేల్చారు. ప్రస్తుతం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధీనంలో 369.45 ఎకరాల భూమి అందుబాటులో ఉండటంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూసేకరణ చేయాలని అధికారులు

# పెసరకు దక్కని మద్దతు ధర

**రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 1.60 లక్షల ఎకరాల్లో పెసర సాగు**

**ప్రభుత్వ కేంద్రాలు ఏర్పాటు కాక వ్యాపారుల ఇష్టారాజ్యం**

**నాఫెడ్‌కు లేఖ రాసి చేతులు దులుపుకున్న మార్క్‌ఫెడ్**



ఖమ్మం: ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు లేకున్నా, అడపాదడపా కురిసిన వర్షాలతో సాగు చేసిన పెసర పంటకు మద్దతు ధర దక్కడం లేదు. ప్రభుత్వ పరంగా కొనుగోళ్లు లేక కేంద్ర ప్రభుత్వం క్వింటాకు నిర్ణయించిన రూ.8,780 ధర దక్కక, వ్యవసాయ మార్కెట్లలో వ్యాపారుల తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో పెసర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్‌కు మార్క్‌ఫెడ్ లేఖ రాసి చేతులు దులుపుకుంది.

**గణనీయంగా పెరిగిన సాగు**

రాష్ట్రంలో పెసర సాధారణ సాగు విస్తీర్ణం 64,610 ఎకరాలుగా అంచనా వేశారు. గత ఏడాది 61,348 ఎకరాల్లోనే సాగైంది. కానీ ఈసారి అంచనాలకు మించి 1,60,182 ఎకరాల్లో సాగు చేశారు. వర్షాభావంతో మెట్టతోపాటు తరి పంటలు లేని చోట రైతులు పెసర సాగు చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. గత ఏడాదితో పోలిస్తే 98,834 ఎకరాల్లో అదనంగా పంట సాగవగా.. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో విస్తీర్ణం ఎక్కువగా ఉంది. పంట చేతికి వచ్చి నూర్పిడి చేస్తున్న రైతులు వ్యవసాయ మార్కెట్లకు తీసుకొస్తున్నారు. అయితే, ఎకరానికి 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందనుకున్నా రెండు క్వింటాళ్లు దాటలేదు. ఈ పంటకు కూడా మద్దతు ధర లేక రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి.

**మద్దతు ధర హుష్**

కేంద్ర ప్రభుత్వం పెసర క్వింటాకు రూ.8,780 మద్దతు ధర ప్రకటించింది. ఈ ధర మార్కెట్లలో ఎక్కడా దక్కడం లేదు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లోనే పరిశీలిస్తే గత నెల 14న కొనుగోళ్లు ప్రారంభం కాగా క్వింటాకు గరిష్టంగా రూ.7,600, రూ.3,400 కనిష్ఠ ధరగా నమోదైంది. అంటే గరిష్ట -- కనిష్ట ధరకు మధ్య వ్యత్యాసం క్వింటాకు ఏకంగా రూ.4,200 తేడా ఉంది. ఈనెల 1న గరిష్టంగా రూ.7,600 పలకగా.. కనిష్ట ధర రూ.3,400కే పరిమితమైంది. కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర ఒక్క క్వింటాకూ దక్కలేదు.

# అభివృద్ధి పేరుతో గోదావరిఖనిలో వివాదాస్పదంగా చెట్ల నరికివేత

**రామగుండం మున్సిపల్ అధికారులపై స్థానికుల నిలదీత**

**కోల్ :** ‘వృక్షో రక్షతి రక్షితః చెట్లను మనం రక్షిస్తే.. అవి మనల్ని రక్షిస్తాయని’ అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యావరణ సందర్భంలో ప్రజలకు హితబోధ చేస్తుంటారు.. ఇవన్నీ ఉచిత సలహాలేనా..? ఆ సూచనలు ప్రజలకు తప్ప తమకు కాదన్నట్టుంది రామగుండం నగర పాలక అధికారుల ధోరణి. పారిశ్రామిక ప్రాంతంలో దశాబ్దాలుగా ప్రజలకు నీడనిస్తూ, ప్రాణవాయువు అందించే వృక్షాల నరికివేత చర్యల పట్ల పర్యావరణ ప్రేమికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటికి మొన్న గోదావరిఖని ప్రధాన చౌరస్తా పోచమ్మ ఆలయం వద్ద 70 యేళ్ల నాటి భారీ వృక్షంను నేలమట్టం చేశారు. అలాగే బస్టాండ్ సమీపంలోని చెట్లను అభివృద్ధి పనుల పేరుతో నరికివేశారు. ఈ చర్యలపై స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళనలు చేపట్టారు. ఈ సంఘటన మరువకముందే తాజాగా రెండు రోజుల క్రితం గోదావరిఖని రాజేష్ థియేటర్ వద్ద గల యేళ్ల నాటి భారీ వృక్షాలను



నరికివేయడం వివాదాస్పదంగా మారింది. అధికారుల తీరుపై సామాజిక మాధ్యమం వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన అధికారులే ఇలా చెట్లను నరకడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . సామాన్యులు చెట్లను నరికితే కేసులు, జరిమానాలు విధించే నగర పాలక అధికారులకు ఇవి కనిపించడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి హుంకరిస్తే అధికారులు కళ్లకు గంతలు కట్టుకోవాల్సిందేనా అని విమర్శిస్తున్నారు. ఇప్పటికే చుట్టూ పరిశ్రమల ప్రభావంతో కాలుష్యపు కబంధపు హస్తంలో చిక్కుకున్న రామగుండంలో పర్యావరణంను పెంపొందించాల్సింది పోయి భారీ వృక్షాలను నరుక్కుంటూ పోతే గాలి నాణ్యత, ఉష్ణోగ్రతలు, నీడ, పచ్చదనంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందనీ, వేసవిలో ప్రకృతి ప్రయోజనాలు కోల్పోతామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో ఒకవైపు కూల్చివేతలు జరుగుతుండగా.. మరోవైపు ప్రకృతి విధ్వంసం కు పాల్పడడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల నరికివేతకు పాల్పడిన బాధ్యులపై పర్యావరణ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

## అసెంబ్లీ గంట మోగితే.. రూ. కోట్లలోనే ఖర్చు!

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లో స్పీకర్ గంట మోగించగానే చర్చ మొదలవుతోంది. కానీ ఆ గంట మోగడం వెనుక ప్రతి గంటకు రూ. 15 నుంచి 20 లక్షల వరకు ఖర్చవుతుందని ఢిల్లీకి చెందిన స్వతంత్ర ఎన్జీవో సంస్థ పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సేకరించిన గణాంకాలు



చెబుతున్నాయి. ఎందుకంటే శాసనసభ నడవాలంటే తెరవెనుక పెద్ద సైన్యమే పనిచేస్తుంది. 250 మంది అసెంబ్లీ సచివాలయ సిబ్బంది, మార్షల్స్, 300 మంది పోలీసులు, శాసనసభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడానికి వివిధ శాఖలకు చెందిన సుమారు 400 మంది సెక్షన్ ఆఫీసర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అసెంబ్లీకి వస్తారు. వారందరికీ ఓవర్ టైం అలవెన్స్, భోజనం, రవాణా ఖర్చు ప్రభుత్వానిదే. దీనికితోడు అసెంబ్లీ హాల్‌లో ఏసీలు, లైటింగ్, లైవ్ టెలికాస్ట్, వాటి నిర్వహణ సిబ్బంది, క్యాంటీన్, కాగితాల ముద్రణ ఖర్చులు అదనం. ఇవి కాకుండా సభ జరిగే రోజున ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి రోజువారీ భత్యం రూ. 2,000, ప్రయాణ భత్యం, హైదరాబాద్‌లో ఉచిత బంగ్లా, కారు, ఇద్దరు పీఏల జీతాలను ప్రభుత్వమే భరిస్తుంది. సభకు హాజరు కాకపోయినా జీతం వస్తుంది కానీ డైలీ అలవెన్స్ మాత్రం సభకు వస్తేనే లభిస్తుంది. ఇలా అన్నీ కలిపితే కేవలం ఒక రోజుపాటు (ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా లెక్కన) రాష్ట్ర శాసనసభ నిర్వహణకు దాదాపు రూ. కోటి నుంచి రూ.కోటిన్నర దాకా ఖర్చవుతుంది. గతంలో ఒక బ్రీఫింగ్ మీటింగ్‌కే రూ. 13.59 లక్షలు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతేడాది రాష్ట్ర అసెంబ్లీ 149 గంటలపాటు జరిగిందని పీఆర్ఎస్ నివేదిక చెబుతోంది.

# ఆ యాప్‌రం ఎక్కువే!

**వివాహేతర సంబంధాల యాప్**

**వినియోగంలో టాప్--5లో హైదరాబాద్**

**డేటా దుర్వినియోగం, సైబర్ నేరగాళ్ల**

**ముప్పు పొంచి ఉందంటున్న పోలీసులు**

**సమస్యలకు ఇలాంటి యాప్‌లు పరిష్కారం కాదంటున్న మానసిక వైద్య నిపుణులు**

**హైదరాబాద్:** వివాహేతర సంబంధాల యాప్‌ల వినియోగంలో దేశంలోని టాప్--5 నగరాల్లో హైదరాబాద్ ఉన్నట్లు తేలింది. డిస్క్రీషన్ డేటింగ్(రహస్య డేటింగ్) పేరిట వివాహేతర సంబంధాలు ఏర్పరుచుకోవడానికి కెనడాకు చెందిన ఓ యాప్ అడ్డాగా మారింది. తాజాగా ఆ విదేశీ యాప్ సంస్థ ప్రకటించిన తాజా గణాంకాల ప్రకారం దేశంలో 5 లక్షల మందికిపైగా యాక్టివ్ యూజర్లు ఉండగా.. ఇందులో హైదరాబాద్‌కు చెందిన 1.10 లక్షల మంది సభ్యత్వం కలిగి ఉన్నారు. యూజర్ల సంఖ్య ఆధారంగా దేశంలోనే టాప్--5 నగరాల్లో భాగ్యనగరం ఉందని కంపెనీ పేర్కొంది. ఐటీ కారిడార్లు గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ ప్రాంతాల నుంచే 60 శాతం ట్రాఫిక్ తమ యాప్‌నకు వస్తోందని వెల్లడించింది. మొత్తం యూజర్లలో 68 శాతం మంది 25 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వారు ఉంటున్నారట. కొన్ని నివేదికల ప్రకారం..ఈ యాప్ కొత్త సబ్‌స్క్రైబర్లలో భారత్ ప్రపంచంలోనే 3వ స్థానంలో ఉంది.

**యాప్ ఫీచర్లలో గోప్యత**

ఇండియా యూజర్ ట్రెండ్స్ అండ్ డేటా ప్రైవసీ నివేదిక ప్రకారం.. ఈ యాప్ అందించే రహస్య ఫీచర్లు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఫొటోలను బ్లర్ చేసుకొనే అవకాశం ఉండటం, క్రెడిట్ కార్డులతో చెల్లింపుల విధానం, బ్యాంక్ స్టేట్‌మెంట్లలో యాప్‌పేరు కనిపించకుండా బిల్లింగ్ చేయడం వంటి సెక్యూరిటీ ఫీచర్లు ఉండటం వల్ల ఇది ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారికి ఆకర్షణీయంగా మారుతోంది.



**పోలీసులు, సైబర్‌నిపుణుల హెచ్చరికలు**

డేటింగ్ యాప్‌ల కోసం వెంపర్లాడే వారిని సైబర్‌నేరగాళ్లు బెదిరించి దోచుకొనే ప్రమాదం ఉందని సైబర్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. సైబర్ క్రైమ్ గణాంకాల ప్రకారం డేటింగ్ యాప్‌లకు సంబంధించిన ఫిర్యాదులు మూడేళ్లలో 40% పెరిగాయి. మరోవైపు డిజిటల్ గోప్యతకు 100% గ్యారంటీ ఉండదని, బ్లాక్‌మెయిల్, ఆర్థిక మోసాల ప్రమాదం ఉందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వివాహేతర సంబంధాల వల్ల సామాజికంగా, మానసికంగా ఎదురయ్యే పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని మానసిక వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వైవాహిక బంధాలు బలహీనపడ్డాయని డేటింగ్‌యాప్‌లను ఆశ్రయించడం సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని చెబుతున్నారు.

## టి.జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు

**జగిత్యాల :** బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. మాజీ ఎన్ఎస్‌యూఐ లీడర్ జగిత్యాల పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మహేష్ తన మిత్రులతో కలిసి జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను నీరుగార్చిందన్నారు. గతంలో కేసీఆర్ చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజానీకానికి చేరవేయడం మన బాధ్యతగా ముందుకు పోవాలని సూచించారు. బీఆర్ఎస్‌లోనే కార్యకర్తలకు నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. మాజీ ఎన్ఎస్‌యూఐ లీడర్ జగిత్యాల పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మహేష్ తన మిత్రులతో కలిసి జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను నీరుగార్చిందన్నారు. గతంలో కేసీఆర్ చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజానీకానికి చేరవేయడం మన బాధ్యతగా ముందుకు పోవాలని సూచించారు. బీఆర్ఎస్‌లోనే కార్యకర్తలకు నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. మాజీ ఎన్ఎస్‌యూఐ లీడర్ జగిత్యాల పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మహేష్ తన మిత్రులతో కలిసి జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను నీరుగార్చిందన్నారు. గతంలో కేసీఆర్ చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజానీకానికి చేరవేయడం మన బాధ్యతగా ముందుకు పోవాలని సూచించారు. బీఆర్ఎస్‌లోనే కార్యకర్తలకు నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. మాజీ ఎన్ఎస్‌యూఐ లీడర్ జగిత్యాల పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మహేష్ తన మిత్రులతో కలిసి జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ..



కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను నీరుగార్చిందన్నారు. గతంలో కేసీఆర్ చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజానీకానికి చేరవేయడం మన బాధ్యతగా ముందుకు పోవాలని సూచించారు. బీఆర్ఎస్‌లోనే కార్యకర్తలకు నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. మాజీ ఎన్ఎస్‌యూఐ లీడర్ జగిత్యాల పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మహేష్ తన మిత్రులతో కలిసి జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ

# బిజినెస్

## 'ఏఐ'ని తగ్గిద్దాం.. టెక్ దిగ్గజాల సంచలన నిర్ణయం



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పరస్పరం పోటీ పడే దిగ్గజ సంస్థల అధినేతలు ఒక కీలక అంశంపై అనూహ్యంగా ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అత్యాధునిక ఘా× మోడళ్ల సామర్థ్యాలను పెంచే వేగాన్ని కొంతకాలం తగ్గించి, భద్రతా చర్యలకు మరింత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడై, ఓపెన్‌ఏఐ సీఈవో సామ్ ఆల్ట్మాన్, ఎక్స్‌ఏఐ అధినేత ఎలోన్ మస్క్ అభిప్రాయపడ్డారు. మితిమీరిన ఏఐ పురోగతిపై ఆందోళనలను వ్యక్తం చేస్తూ ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడై తాజాగా సుదీర్ఘ పదాల వ్యాసాన్ని ప్రచురించారు. ఇందులో ఏఐ అభివృద్ధిని పూర్తిగా నిలిపివేయాలని కాకుండా, అత్యాధునిక మోడళ్ల సామర్థ్యాలు పెరుగుతున్న వేగాన్ని కొంత తగ్గించాలని ఆయన సూచించారు. అలా చేస్తే ఏఐ భద్రత, నియంత్రణ, ప్రమాదాల అంచనా వంటి అంశాలు సాంకేతిక పురోగతికి అనుగుణంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. "ఏఐ మోడళ్ల సామర్థ్యాలను మెరుగుపరిచే వేగాన్ని మనం తగ్గించాలి. పురోగతి అయినా వేగంగానే ఉంటుంది. అయితే మనకు లభించే అదనపు సమయాన్ని తెలివిగా ఉపయోగించుకోవాలి" అనేది అమోడై ప్రధాన వాదన. ఘా×ని పూర్తిగా ఆపడం వల్ల దాని ప్రయోజనాలను కోల్పోయే ప్రమాదం ఉందని, అదే సమయంలో ఎలాంటి నియంత్రణలు లేకుండా వేగంగా ముందుకు వెళ్లడం కూడా ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు. ఏఐ వ్యవస్థలు తమకంటే మెరుగైన తదుపరి తరం వ్యవస్థల అభివృద్ధికి మరింతగా సహకరించే స్థాయికి చేరుకుంటున్నాయని అమోడై ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సామర్థ్యాల అభివృద్ధి ఇదే వేగంతో కొనసాగితే, వచ్చే 6 నుంచి 12 నెలల్లో తప్పుదోవ పట్టిన ఏఐ ఏజెంట్ల సమూహం ఇంటర్నెట్‌ను తమ చేతుల్లోకి తీసుకోవచ్చని ఆయన హెచ్చరించారు. అలాంటి పరిస్థితి ఏర్పడితే వందల బిలియన్ డాలర్ల మేర ఆర్థిక నష్టం సంభవించే అవకాశం ఉందని అంచనా వేశారు.

ఈ ఆందోళనలకు ఇటీవల జరిగిన ఒక ఘటన మరింత బలం చేకూర్చింది. జూలైలో ఓపెన్‌ఏఐ సంస్థ నిర్వహించిన అంతర్గత సైబర్‌సెక్యూరిటీ పరీక్షల సమయంలో కొన్ని ఏఐ మోడళ్లు తమను ఇంటర్నెట్ నుంచి వేరు చేయడానికి ఏర్పాటు చేసిన నియంత్రణలను దాటాయి. అనంతరం ఓపెన్‌ఏఐ అంతర్గత పరిశోధనా మౌలిక వసతులతో పాటు 'హగ్గింగ్ ఫేజ్' వ్యవస్థల్లోకి చొరబడ్డాయి.

### స్వతంత్ర నిపుణులకు యాక్సెస్

ఈ నేపథ్యంలో ఏఐ సంస్థల్లో భద్రతా పరీక్షలను మరింత స్వతంత్రంగా నిర్వహించాలనేది అమోడై ప్రతిపాదనల్లో ఒకటి. ఆంత్రోపిక్ తమ వ్యవస్థలకు ఉద్యోగుల తరహా యాక్సెస్ కల్పిస్తూ థర్డ్‌పార్టీ నిపుణులను అనుమతిస్తామని ప్రకటించింది. వీరు సంస్థ భద్రతా ప్రమాణాలను వాస్తవంగా పాటిస్తుందా లేదా అన్నది స్వతంత్రంగా పరిశీలించనున్నారు. ఈ ప్రతిపాదనకు సామ్ ఆల్ట్మాన్ వెంటనే మద్దతు తెలిపారు. ఓపెన్‌ఏఐ కూడా అదే విధానాన్ని అనుసరిస్తుందని వెల్లడించారు. ఈ అంశంపై మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని చెప్పారు. ఇక ఎలాన్ మస్క్ కూడా దీనికి మద్దతు పలుకుతూ అమోడై చేసిన పోస్టును ఉటంకిస్తూ "డారియో చెప్పింది నిజమే" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## స్టాక్ మార్కెట్ క్లోజింగ్ ఆక్షన్ సెషన్..

# సెబీ కొత్త ప్రతిపాదనలు



స్టాక్ మార్కెట్‌లో ఇటీవల ప్రవేశపెట్టిన క్లోజింగ్ ఆక్షన్ సెషన్ కారణంగా ఎక్స్‌పైరీ రోజున డెరివేటివ్స్ సెటిల్‌మెంట్ ధరల నిర్ణయంపై తలెత్తిన ఆందోళనలకు పరిష్కారం చూపేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కీలక మార్పులను ప్రతిపాదించింది. ఇండెక్స్, సింగిల్ స్టాక్ డెరివేటివ్స్ కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ సెటిల్‌మెంట్ ధరను ఎలా నిర్ణయించాలన్న అంశంపై రెండు ప్రత్యామ్నాయాలను సూచించింది. ఈ ప్రతిపాదనలపై మార్కెట్ భాగస్వాములు అక్టోబర్ 3 వరకు తమ అభిప్రాయాలను సమర్పించవచ్చు.

### సీఏఎస్‌తో వచ్చిన మార్పులపై సమీక్ష

ఈక్విటీ క్యాష్ మార్కెట్‌లో సీఏఎస్‌ను సెబీ గత ఆగస్టు 3 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. షేర్లకు మరింత పారదర్శకంగా క్లోజింగ్ ప్రైస్ నిర్ణయించడమే దీని ప్రధాన ఉద్దేశం. అయితే ఎక్స్‌పైరీ రోజుల్లో సీఏఎస్ సమయంలో ఇండెక్స్ ఆప్షన్స్‌లో భారీగా ట్రేడింగ్ జరగడం, ఇండెక్స్ స్థాయిల్లో హెచ్చుతగ్గులు కనిపించడంతో డెరివేటివ్స్ సెటిల్‌మెంట్ ధరపై మార్కెట్ భాగస్వాములు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో ప్రస్తుత విధానాన్ని సమీక్షించనున్నట్లు సెబీ ఇటీవల ప్రకటించింది.

### రెండు సెటిల్‌మెంట్ విధానాలు

బ్లెండెడ్ వీవ్యాప్: ఈ విధానంలో సాధారణ నిరంతర ట్రేడింగ్ సెషన్ చివరి 30 నిమిషాల్లో జరిగిన లావాదేవీలతో పాటు, 10 నిమిషాల సీఏఎస్‌లో జరిగిన ట్రేడ్లను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. రెండు సెషన్లలో జరిగిన వాస్తవ ట్రేడింగ్ వాల్యూమ్ ఆధారంగా వాటికి వెయిటేజీ ఇచ్చి సెటిల్‌మెంట్ ధరను నిర్ణయిస్తారు. సీటీఎస్ వీవ్యాప్: ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని కొనసాగించడం మరో ప్రత్యామ్నాయం. అంటే సాధారణ ట్రేడింగ్ సెషన్‌లో చివరి 30 నిమిషాల్లో జరిగిన లావాదేవీల వాల్యూమ్ వెయిటెడ్ యావరేజ్ ప్రైస్ ఆధారంగానే డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ సెటిల్‌మెంట్ ధరను నిర్ణయిస్తారు.

### ఏడాది పాటు ప్రస్తుత విధానమే?

సీఏఎస్ కొత్త వ్యవస్థ కావడంతో మార్కెట్ పాల్గొనేవారికి దానిపై మరింత అవగాహన రావడానికి సమయం ఇవ్వాలని సెబీ భావిస్తోంది. అందువల్ల వెంటనే బ్లెండెడ్ వీవ్యాప్‌కు మారకుండా, కనీసం ఏడాది పాటు సీటీఎస్ వీవ్యాప్‌ను కొనసాగించి, ఆ తర్వాత సీఏఎస్‌లో లిక్విడిటీ, భాగస్వామ్యం, వివిధ మార్కెట్ పరిస్థితుల్లో వేలం పనితీరును సమీక్షించి బ్లెండెడ్ వీవ్యాప్‌కు మారే అవకాశాన్ని పరిశీలించాలని ప్రతిపాదించింది.

### ఇండెక్స్ వ్యాల్యూ ప్రదర్శనకు బ్రేక్?

సీఏఎస్ సమయంలో కనిపించే ఇండికేటివ్ ఇండెక్స్ వాల్యూపై కూడా సెబీ కీలక ప్రతిపాదన చేసింది. వేలంలో ఉన్న ఆర్డర్ల ఆధారంగా రూపొందే ఇండికేటివ్ ఈక్విలిబ్రియం ప్రైస్ వాస్తవంగా జరిగిన ట్రేడ్ ధర కాదని, అందువల్ల దాని ఆధారంగా రూపొందే ఇండెక్స్ విలువను కూడా వాస్తవ మార్కెట్ స్థాయిగా భావించే అవకాశం ఉందని సెబీ పేర్కొంది. ఈ నేపథ్యంలో సీఏఎస్ సమయంలో ఐఈపీ ఆధారంగా రూపొందే ఇండికేటివ్ ఇండెక్స్ వాల్యూను ప్రదర్శించకుండా ఉండే అవకాశం ఉంది. అయితే వ్యక్తిగత షేర్లకు సంబంధించిన ఐఈపీలను మాత్రం కొనసాగించాలని ప్రతిపాదించింది.

### మార్కెట్ టైమింగ్స్‌లోనూ మార్పుల ప్రతిపాదన

సెటిల్‌మెంట్ విధానంతో పాటు సీటీఎస్, సీఏఎస్, డెరివేటివ్స్ ట్రేడింగ్ మధ్య సమయ సమన్వయాన్ని కూడా సెబీ పునఃపరిశీలిస్తోంది. ఇందులో రెండు టైమింగ్ ఆప్షన్లను ప్రతిపాదించింది. ఒకదానిలో సీఏఎస్‌కు ముందు సీటీఎస్‌ను 3:30 గంటల వరకు, ఎఫ్‌డవో ట్రేడింగ్‌ను 3:45 గంటల వరకు కొనసాగించే విధానం ఉంది. మరోదానిలో సీటీఎస్‌ను 3:15 గంటలకు, ఎఫ్‌డవోను 3:30 గంటలకు ముగించే అవకాశం ఉంది. అదేవిధంగా సీఏఎస్ ముగిసిన తర్వాత డెరివేటివ్స్ ట్రేడింగ్ వ్యవధిని ఐదు నిమిషాలకు పరిమితం చేయడం, సెషన్ల మధ్య మార్పు సమయాన్ని ఒక నిమిషానికి తగ్గించడం వంటి ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. సీఏఎస్‌లో రిఫరెన్స్ ధరకు–1 శాతానికి మించి ఉన్న లిమిట్ ఆర్డర్లను రద్దు చేయడంపై పరిమితులు, ధరను మెరుగుపరిచే దిశలో మాత్రమే మార్పులకు అనుమతి ఇవ్వడం వంటి చర్యలను కూడా సెబీ పరిశీలిస్తోంది.

## ప్రపంచంలోనే పొడవైన స్టీల్ స్లాగ్ రోడ్డు.. జిందాల్ స్టీల్ గిన్నిస్ రికార్డ్

ఇంటర్నెట్ డెస్క్: జిందాల్ స్టీల్ లిమిటెడ్ కంపెనీ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్ వద్ద ప్రపంచంలోనే పొడవైన స్టీల్ స్లాగ్ రహదారిని నిర్మించి ఈ రికార్డును దక్కించుకొంది. ఈ మేరకు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. స్టీల్ తయారీ ప్రక్రియలో వెలువడే చెత్తను స్టీల్ స్లాగ్‌గా పిలుస్తారు. సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తో జిందాల్ స్టీల్ కంపెనీ జట్టుకట్టి.. దాదాపు 2 లక్షల టన్నుల ప్రాసెస్ చేసిన స్టీల్ స్లాగ్‌తో 1.85 కిలోమీటర్ల పొడవైన రోడ్డును నిర్మించింది. సాధారణ రోడ్లతో పోలిస్తే.. స్టీల్ స్లాగ్ రహదారులు ఎక్కువ కాలం మన్నుతాయని శాస్త్రీయంగా తేలింది. 30–40 శాతం వరకు ఖర్చు తగ్గుతుంది. నిర్వహణ వ్యయాలు కూడా తక్కువే. శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాల కలయికతో దేశ నిర్మాణానికి అవసరమైన విలువైన వనరులను తయారు చేయొచ్చని ఇండియన్ స్టీల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జిందాల్ స్టీల్ లిమిటెడ్ ఛైర్మన్ నవీన్ జిందాల్ తెలిపారు. ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి వ్యర్థాల నుంచి సంపద సృష్టించొచ్చని అన్నారు. స్టీల్ స్లాగ్‌ను రోడ్డు నిర్మాణంలో విలువైన వనరుగా అభివర్ణించారు.




## జూనియర్ హాకీ ఆసియా కప్..

# భారత్‌కు డబుల్ ధమాకా



మోఖీ (చైనా): ఆసియా కప్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో భారత మహిళల జట్టు, పురుషుల జట్టు స్వర్ణాలు సాధించాయి. చైనాతో జరిగిన ఫైనల్‌లో భారత మహిళా జట్టు 1–0 తేడాతో గెలుపొందింది. మ్యాచ్‌లో నమోదైన ఏకైక గోల్‌ను భారత క్రీడాకారిణి సానిక చంద్రకాంత్ మనే 17వ నిమిషంలో సాధించింది. భారత మహిళల జట్టు ఈ కప్‌ను గెలుచుకోవడం ఇది వరుసగా మూడోసారి కావడం విశేషం. 2023 ఎడిషన్‌లో దక్షిణ కొరియాను ఓడించి తొలి టైటిల్ సాధించిన భారత్.. 2024 ఎడిషన్‌లో చైనాను మట్టికరిపించి రెండోసారి విజేతగా నిలిచింది. తాజాగా ఆసియా కప్ ఛాంపియన్‌గా అవతరించిన భారత జట్టు జూనియర్ ప్రపంచ కప్‌లో స్థానాన్ని ఖరారు చేసుకుంది. హ్యాట్రిక్ కొట్టిన భారత అమ్మాయిల బృందానికి హాకీ ఇండియా నగదు ప్రోత్సాహం ప్రకటించింది. జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ప్రతి ఒక్కరికీ రూ.1.5 లక్షల నగదు బహుమతి ఇస్తామని తెలిపింది.

అబ్బాయిలు కూడా

ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో భారత్ 4–1 తేడాతో కొరియాను ఓడించింది. భారత్ తరపున అజిత్ యాదవ్ (9వ నిమిషం), అన్మోల్ (13వ), ప్రభ్‌దీప్‌సింగ్ (21వ), అషు మౌర్య (50వ) గోల్స్ చేశారు. కొరియా ఓటమి ఖాయమైన తర్వాత 54వ నిమిషంలో ఆ జట్టు ప్లేయర్ లీ మిన్–హ్యోక్ గోల్ చేశాడు. ఈ టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా నాలుగో టైటిల్ కావడం విశేషం. గత మూడు ఎడిషన్లలో (2015, 2023, 2024) పాకిస్థాన్ ప్రత్యర్థి కాగా.. మూడుసార్లు చిరకాల ప్రత్యర్థిని భారత్ చిత్తుగా ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. అబ్బాయిల బృందానికి కూడా హాకీ ఇండియా జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3

## టీమిండియాలోకి ఎవరూ ఊహించని ప్లేయర్లు?



ఈ నెలఖారులో వెస్టిండీస్‌తో ప్రారంభం కానున్న వన్డే, టీ20 సిరీస్‌కు భారత జట్లను బీసీసీఐ సెలక్షన్ కమిటీ సోమవారం ప్రకటించే అవకాశముంది. అయితే మహారాష్ట్ర బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ తిరిగి వన్డే జట్టులోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆసియా క్రీడల కోసం జపాన్‌కు వెళ్లనుండడంతో అతడి స్దానంలో గైక్వాడ్‌ను ఎంపిక చేయాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్–వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ సెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానుండగా.. అదే సమయంలో భారత మరో జట్టు ఆసియా క్రీడల్లో బిజీగా ఉండనుంది. ఒకే సమయంలో రెండు వేర్వేరు టోర్నీలు జరుగుతుండటంతో జట్ల ఎంపిక సెలక్టర్లకు పెద్ద సవాలుగా మారింది. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ వంటి కీలక ప్లేయర్లు ఏషియన్ గేమ్స్ కారణంగా విండీస్‌తో వన్డేలకు అందుబాటులో ఉండకపోవచ్చు. ఒకవేళ బుమ్రా ఆసియా క్రీడల్లో పాల్గొనకపోతే కచ్చితంగా విండీస్ సిరీస్‌లో ఆడుతాడు. రుతురాజ్ చివరగా డిసెంబర్ 2025లో దక్షిణాఫ్రికాపై భారత తరపున ఆడాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీ సాధించినప్పటికి, జట్టులో పోటీ కారణంగా అతడు చోటు కోల్పోయాడు. సీనియర్ జట్టులో లేకపోయినా భారత 'ఎ' జట్టులో మాత్రం రెగ్యులర్ సభ్యునిగా రుతురాజ్ ఉన్నాడు. ఆస్ట్రేలియా 'ఎ'తో జరగనున్న అనాధికరిక వన్డే సిరీస్‌లో ఇండియా–ఎ కెప్టెన్‌గా గైక్వాడ్ వ్యవహరించనున్నాడు. ఇక గైక్వాడ్‌తో పాటు స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కూడా తిరిగి వన్డే జట్టులోకి రానున్నట్లు సమాచారం. కేఎల్ రాహుల్‌కు బ్యాకప్‌గా అతడిని తీసుకోవాలని సెలక్టర్లు యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఆసియాకప్, విండీస్ వన్డే షెడ్యూల్

సెప్టెంబర్ 27: విండీస్‌తో తొలి వన్డే

సెప్టెంబర్ 28: ఆసియా క్రీడల క్వార్టర్ ఫైనల్ మ్యాచ్

సెప్టెంబర్ 30: గౌహతిలో విండీస్‌తో రెండో వన్డే

అక్టోబర్ 1: ఆసియా క్రీడల సెమీ–ఫైనల్

అక్టోబర్ 3: విండీస్‌తో మూడో వన్డే.. అదే రోజు ఆసియా క్రీడల స్వర్ణ, కాంస్య పతకాల మ్యాచ్‌లు

# స్పోర్ట్స్

## జూనియర్లు జయహో.. పసిడితో గర్జించిన అబ్బాయిలు, అమ్మాయిలు..!

ఏహెచ్‌ఎఫ్ జూనియర్ ఆసియా కప్‌లో భారత్ పంజా విసిరింది. టాప్ గేర్‌లో ఆడిన టీమిండియా ఏకంగా రెండు విభాగాల్లోనూ పసిడితో మెరిసింది. ఆదివారం ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో దక్షిణ కొరియాపై అబ్బాయిల జట్టు జయభేరి మోగించగా.. ఉత్కంఠ పోరులో చైనాకు చెక్ పెట్టారు అమ్మాయిలు. దాంతో.. స్వల్ప వ్యవధిలోనే పోడియం మీద మువ్వన్నెల జెండా రెండుసార్లు రెపరెపలాడింది. అంతేకాదు ఎఫ్‌ఐహెచ్




జూనియర్ వరల్డ్‌కప్ బెర్తును సొంతం చేసుకుంది. హాకీలో సీనియర్ జట్లు విఫలమైనా.. జూనియర్ టీమ్ మాత్రం పసిడి పతకం కొల్లగొట్టింది. ఆసియా కప్‌లో పురుషుల, మహిళల జట్లు అద్భుత విజయంతో స్వర్ణం సాధించాయి. ఆదివారం టైటిల్ పోరులో అబ్బాయిల బృందం చేతిలో దక్షిణ కొరియా కంగుతినగా.. అమ్మాయిల ధాటికి చైనా తోకముడిచింది. కొరియాతో ఫైనల్లో 4–1తో విజయం సాధించింది పురుషుల జట్టు. ఆట మొదలైన 9వ నిమిషంలోనే అజీత్ యాదవ్ గోల్ చేయగా.. అన్మోల్ ఎక్కా 13వ నిమిషంలో, ప్రభ్‌దీప్ సింగ్ గోల్‌తో తొలి అర్ధ భాగంలోనే భారత్ పైచేయి సాధించింది. రెండో అర్థ భాగంలో కొరియా ఖాతా తెరిచినా అశూ మౌర్యలు చెరొక గోల్‌తో టీమిండియా స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందింది. తద్వారా ఎఫ్‌ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తు పట్టేసింది.

దుర్బేధ్యమైన డిఫెన్స్‌తో

టైటిల్ పోరులో అమ్మాయిల జట్టు సైతం గొప్పగా ఆడి చైనాను నిలువరించింది. దుర్బేధ్యమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని అడ్డుకున్న టీమిండియా 1–0తో గోల్డ్ మెడల్ కొల్లగొట్టింది. ఈ విజయంతో ఐదో ఎఫ్‌ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ పోటీలకు అర్హత సాధించింది టీమిండియా. సంచలన ప్రదర్శనతో ఆసియా కప్ గెలుపొందిన మహిళల జట్టుకు హాకీ ఇండియా రివార్డులు ప్రకటించింది. స్క్వాడ్‌లోని ప్లేయర్లకు రూ.3 లక్షలు, కోచింగ్ సిబ్బందికి తలా రూ.1.5 లక్షల నగదు బహుమతి ప్రకటించింది. సైతం గొప్పగా ఆడి చైనాను నిలువరించింది. దుర్బేధ్యమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని అడ్డుకున్న టీమిండియా 1–0తో గోల్డ్ మెడల్ కొల్లగొట్టింది. ఈ విజయంతో ఐదో ఎఫ్‌ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ పోటీలకు అర్హత సాధించింది టీమిండియా. సంచలన ప్రదర్శనతో ఆసియా కప్ గెలుపొందిన మహిళల జట్టుకు హాకీ ఇండియా రివార్డులు ప్రకటించింది. స్క్వాడ్‌లోని ప్లేయర్లకు రూ.3 లక్షలు, కోచింగ్ సిబ్బందికి తలా రూ.1.5 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.